శ్రీరస్తు　　శ్రీ మాత్రేనమః　　శుభమస్తు

ప్రమాధినామ సంవత్సర సిద్ధాంత పంచాంగం

శ్లో॥ శ్రీకళ్యాణ గుణావహం రిపుహరం దుస్స్వప్న దోషాపహం।
గంగాస్నాన విశేష పుణ్యఫలదం గోదాన తుల్యం నృణామ్॥
ఆయుర్వృద్ధిదముత్తమమ్ శుభకరం సంతాన సమ్పుత్త్రప్రదం।
నానాకర్మ సుసాధనం సముచితం పంచాంగం మాకర్ణ్యతాం॥



శ్రీ విద్యాశంకర భారతీస్వామివారు

శ్రీ గాయత్రీ పీఠం, సాంగవేద పాఠశాల, శంకరమఠ స్థాపకులు

శ్రీ లంకా సుబ్రహ్మణ్యశాస్త్రిగారు

పంచాంగకర్త

శ్రీ గాయత్రీ పీఠం, మచిలీపట్నం

సాంగవేద పాఠశాల, శంకర మఠం ప్రచురణ

శ్రీ గాయత్రీ పీఠము – మచిలీపట్టణము

అర్ష విజ్ఞాన వైశిష్ట్యమును గుర్తించి, తద్విజ్ఞాన బోధకములగు వేదశాస్త్రముల సంరక్షణార్థమై శ్రీ రాళ్ళభండి వెంకటసీతారామశాస్త్రిగారు అస్తిక బృందం సహాయమున మచిలీపట్టణమున శ్రీ సాంగవేద పాఠశాల యను మహా సంస్థను ది. 22-8-1931 న స్థాపించి, గొడుగుపేటలో పాఠశాలకు భవనముల నిర్మించి 1938 సం॥న అచట శ్రీ గాయత్రీ శంకర దత్తాత్రేయాదిమూర్తుల ప్రతిష్ఠించి, శ్రీ శృంగేరి, కాంచీ శ్రీ కామకోటి పీఠాధి పతులఅను గ్రహమున ది. 26-1-1953 న తురీయాశ్రమ స్వీకార మొనర్చి, శ్రీ విద్యాశంకర భారతీస్వామి నామధారులై, భక్తి, జ్ఞాన ప్రచారార్ధమై శ్రీ గాయత్రీ పీఠమును స్థాపించి, ఆంధ్రదేశమున నిరంతర పర్యటనమొనర్చి ఉపన్యాస వాగామృతముచేతను బహు గ్రంథ రచనల చేతను, నానా ప్రదేశములందు శంకర మఠాది నిర్మాణములచేతను గీతాజ్ఞాన యజ్ఞా చరణముల చేతను, భక్తి జ్ఞాన వైరాగ్య ప్రబోధమును బహుముఖముగా నొనర్చి 3-6-1973 సంవత్సరమున బ్రహ్మీభూతులైరి. అర్హులగు ఐదుగురు శిష్యులకు తురీయాశ్రమమును అనుగ్రహించిరి. అనేక గ్రంథముల రచించిరి.

1961 సం॥రము నుండి 1973 సం॥రము వరకు అమలాపురం, ముమ్మిడివరం, కాకినాడ, అనంతపురం, కొత్తూరు, కళ్యాణదుర్గం, భీమవరం, ఖమ్మంమెట్టు మొదలగు పట్టణములలో శంకరమఠముల నిర్మాణములు జరుపబడినవి.

శ్రీవారి జయంతి కార్తీక శుక్ల నవమి ; వర్ధన్తి జ్యేష్ట శుద్ధ తదియ.

శ్రీ గాయత్రీ పీఠ స్థాపనోత్సవము – మాఘ శుక్ల ద్వాదశి

శ్రీవారి శిష్యులగు శ్రీ చిదానంద భారతీస్వామివారు (రామాయంపేట) వారి అనంతరం పీఠాధిపత్యము వహించి అమోఘ తపస్సుతో పరిపూర్ణులై శ్రీముఖ ఫాల్గుణ బ॥ ఏకాదశిరోజున (ది. 7-4-94) న రామాయంపేటలో సిద్ధిపొందిరి.

శ్రీరస్తు

స్వస్తిశ్రీ ప్రమాథినామ సంవత్సర ఫలితాంశము

ఈ సంవత్సరము, ప్రభవ మొదలైన 60 సంవత్సరములలో 13వది. దీని నామము ప్రమాథి. ప్రమాథి అను పదము "మథి" అను ధాతురూపమునుంచి ఉత్పన్నమయినది. "కుధి, పుధి, లుధి, మధి హింసాసంక్లేశనయోః" భ్వాది ధాతువు. హింసార్థమును, క్లేశమును ఇచ్చు ఈ పదముకు "ప్ర" అను ఉపసర్గచేరి విశేషముగా హింసించు అర్థములో "ప్రమాథి" అను శబ్దస్వరూపమేర్పడినది. ప్రమథానాం అధిపః ప్రమథాధిపః. ఈశ్వరుడు, ప్రమథులు, గణములు, సైనికులు అను అర్థములు ప్రకాశమవును. ఇది పంచ సంవత్సర విభాగములో 3వది. ఇదావత్సరమనియు, చంద్రదేవతాకము, రవిగ్రహాధిపత్యము, "వారాహీ" దేవతాస్వరూపము. 60 సంవత్సరముల ద్వాదశయుగ విభాగములో పురందర దేవతాకమైన 3వ యుగములో 3వది. వారాహీదేవత "మహాసేనా" నాయకురాలిగా బ్రహ్మాండ పురాణములో వర్ణింపబడినది. ఆ దేవతను "ప్రమాథిగా" ఈ సంవత్సరము ధ్యానించవలెను.

।వారాహీం, ప్రణమామో ధూర్జటి. హర్షాబ్ధి, పూర్ణచంద్రాం, తాం ।
శ్రేయోభివృద్ధి దాత్రీం, కృత నిజనామ్నీం, ప్రమాథీతి ॥

ధూః,గంగా జలయందు గలవాడు ఈశ్వరుడు. ధూః సమస్తభారములను శిరస్సుయందు వహించినవాడు. అటువంటి ఈశ్వరుని హర్షమును, పూర్ణిమరోజు చంద్రుడు సముద్రమును యే ప్రకారముగా వృద్ధి పొందించునో అటులనే వృద్ధి పొందించునట్టియు నమస్కరించు వారి శ్రేయోభివృద్ధినిచ్చునట్టియు ప్రమాథి అని నిజమైన పేరుగల వారాహీదేవతకు నమస్కరించుచున్నాము. 1

ఈ సంవత్సరారంభము నుంచి సంవత్సరాంతము వరకు ఈ శ్లోకము ప్రతి వక్కరు ప్రతిరోజు పఠించి శ్రేయోభివృద్ధిని పొందగలరు.

ఈ సంవత్సరము రాజు గురువు, మన్త్రి బుధుడు, సేనాధిపతి కుజుడు, సస్యాధిపతి శని, ధాన్యాధిపతి గురువు, అర్ఘాధిపతి కుజుడు, మేఘాధిపతి కుజుడు, రసాధిపతి చంద్రుడు, నీరసాధిపతి శని, ఈ నవ నాయకులలో 4గురు శుభులు, 5గురు క్రూరులు. గురువుకు 2 ఆధిపత్యములు, బుధునికి 1, చంద్రునికి 1, కుజునికి 3 ఆధిపత్యములు, శనికి 2 ఆధిపత్యములు వచ్చినవి. 2 క్రూరులు, 3 శుభులు, శుభాధికముగా భావింపనగును. రాజైన గురువు నౌకావాహనారూఢుడు. జనులకు భ్రమ కలుగును. చతుష్పాత్తులకు పీడ కలుగును. భూమి తక్కువగా ఫలించును. వర్షము తక్కువగా కురియును. ప్రజలు సుఖపడుదురు. ద్విజులు ధర్మ, కర్మలు ఆచరించెదరు. రాజులు నీతియుక్తులై సన్మార్గములో నుందురు. ప్రజలలో పాపబుద్ధులేర్పడును. పరీక్షలలో బుద్ధిహీనత యేర్పడును. చోరాగ్ని శస్త్రబాధలు కలుగును. యుద్ధపరిస్థితులేర్పడును. చైత్రమాసములో గోధుమల ధర అధికము. వైశాఖ, అధికజ్యేష్ఠ నిజజ్యేష్ఠములలో అన్ని ధ్యానములకు ధరలు పెరుగును. మిక్కిలి అరిష్టములు సంభవించును. ఆషాఢ, శ్రావణమాసములలో స్వల్పమేఘము, భాద్రపదములో అధిక మేఘము, కార్తీకములో ఆహారపదార్థములకు అన్నిటికి అత్యధిక ధర. వక్కలు, ఇంగువ, కుంకుమపువ్వు, అగరు సుగంధ ద్రవ్యములకు, పట్టువస్త్రములకు, కొబ్బరికాయలకు ధర పెరుగును. ఈ ప్రమాథి సంవత్సరము చాంద్రమాన రీత్యా బహుధాన్య సంవత్సర ఫాల్గుణకృష్ణ అమావాస్యాంతం బుధవారం రాత్రి 12-24 ని॥లకు ప్రారంభించును. పూర్వాభాద్రా నక్షత్రం 4వ పాదం

ప్రకాశకులు : ఎన్.వి. గోపాల్ అండ్ కో., 21/3 రాజాబాదర్ స్ట్రీట్, చెన్నై - 600 017.

మీనరాశి, వృశ్చిక లగ్నం, మీననవాంశ 0.2 ని॥లు మాత్రమే భోగ్యము స్థిరలగ్నము. లగ్న షష్ఠాధిపతి కుజుడు వ్యయస్థానమును పొందెను. కాని లగ్నాంశ లగ్నాధిపాంశలుమీనములగుట విశేషము. ధనపంచమాధిపతి గురువు వృశ్చికాంశను పొందెను. స్థిరాంశ. గురు కుజుల ప్రభావము బాగుగా నుండును. రాజు గురువు, సేనాధిపతి కుజుడు. అందుచే ప్రభుత్వము స్థిరముగా వుండును. సైనిక వ్యయము అధికమగును. బుధుడు పంచమ స్థానము రవి, చంద్ర, గురువులతో కలసి వుండుటచేతను ఈ సంవత్సరము మన్త్రి స్థానమలంకరించుట చేతను సౌమ్యతగా నుండును.

గు 8 బు 7 చ4 ర4	శ 3 శు 2		
	వర్ష లగ్నము 17-3-1998 రాత్రి 12-24 18-3-1899 A.M. 0.24		రా 11
కే 5			
	ల 12	కు 12	

గురునికి ధాన్యాధిపతిత్వము వచ్చి స్వస్థానమైన మీనములో వుండుట, లగ్నముకు పంచమ స్థానమగుటచే ఆహారధాన్యములు బాగుగా లభ్యమగును. భాగ్యాధిపతియగు చంద్రుడు రసాధిపత్యమును పొంది రాజ్యలాభాధిపతులతోను, ధనపంచమాధిపతులతోను కలియుటచే ఫలములు బాగుగా ఫలించి విశేష లాభములనిచ్చును. అర్ఘాధిపతి కుజుడు చరరాశిలో వుండుటచే ధరలు నిలకడగా వుండవు. తృతీయచతుర్థాధిపతియగు శని షష్ఠస్థానములో నీచను పొంది, సప్తమ వ్యయాధిపతియగు శుక్రునితో కలియుట, శని శుక్రులు మిత్రులగుటచేతను శనికి, సస్యాధిపత్య, నీరసాధిపత్యములు వచ్చుటచేతను సస్యసంపద నీరస వస్తువులు బాగుగా నుండును. వృశ్చిక లగ్నమగుటచే పశ్చిమదేశములో దుర్భిక్షము. 9 నెలలు బాధాకరముగా నుండును. ఉత్తరదేశములో అర్థనిష్పత్తి బాగుండును. అన్ని వస్తువులు సమమైన ధరలతో వుండును. తూర్పుదేశములో రాజకలహములు, 3 నెలలు దుఃఖకరముగా నుండును. తరువాత సౌఖ్యము కలుగును.

మధ్యదేశములో ధాన్యనాశము జరుగును. దక్షిణదేశములో దేశభంగము రాబోవు సంవత్సరములో జరుగును. 5 నెలల తరువాత ధాతువుల విక్రయము మంచిది. గురుదశా రాహ్వంతర శేషం 0-7-3 రాహువు లగ్నమునకు భాగ్యస్థానములో వుండుట రాహువును భాగ్యాధిపతి, రాజ్యాధిపతి అష్టమలాభాధిపతులతో కలసిన గురువు స్వస్థానములో వుండి చూచుట చాలా మంచిది.

ప్రమాథి చైత్రకృష్ణ త్రయోదశీ బుధవారము ది 14-4-1999 పగలు గం॥ 11-55 ని॥లకు అశ్వని 1 లో మేషరాశిలో జగత్ప్రాలకుడైన రవి ప్రవేశించును. ఉత్తరాభాద్రా నక్షత్రము 1వ పాదము మీనరాశి కర్కాటక లగ్నము కర్కాటకాంశ. లగ్నాధిపతి భాగ్యస్థితి. ధనాధిపతి రాజ్యస్థితి ఉచ్ఛస్థితి. సప్తమాష్టమాధిపతి శని నీచను పొంది రాజ్యస్థానములో వుండుట మంచి కాదు.

రవి శనులకు వైరము అంత మంచిగా వుండదు. దేశము కొన్ని వడిదుడు కులనుయెదుర్కొనవలసియుండును. లగ్నమందలి రాహువు క్రూరుడైననూ వాని ప్రభావము అంతగా వుండదు. స్థానాధిపతి సౌమ్య గ్రహములతో కలియుట మంచిది. అయిననూ చైత్రమాసములో రాహుప్రభావ ముండును. క్రౌర్యముగా నుండును. నిజజ్యేష్ఠ, ఆషాఢమాసములలో కుజప్రభావ ముండును. బుద్ధికుశలతచే పరిపాలన బాగుండును. సౌఖ్యం. భాద్రపద, ఆశ్వయుజ మాసములలో కేతుప్రభావ ముండును. అసౌకర్యము, ప్రమాదములు. కార్తీక మార్గశిరములలో గురు, బుధ, చంద్రుల ప్రభావము భాగ్యాభివృద్ధి, పరస్పరము మిత్రత్వము శుభకరముగా నుండును. పుష్యమాసం రవి శనుల ప్రభావము వైరములు అయిననూ పాలకవర్గము వృద్ధి చెందును. మాఘ ఫాల్గుణములలో

గు 8 చ 5 బు 4	ర1 శ 4	శు12	
	జగల్లగ్నము 14-4-1999 బుధవారము పగలు గం 11-55 ఉత్తరాభాద్ర నక్షత్రం 1		ల 4 రా 11
కే 5			
		కు 11	

శుక్రప్రభావముండును లాభకరము, సౌఖ్యము, సుభిక్షం. శని దశాశేషం 16-7-29 శన్యంతరశేషం 0-8-2 శనికి అస్తంగత దోషము పట్టినది. గురువుకు అస్తంగతత్వము యేర్పడినది. అయిననూ స్వక్షేత్రస్థితి, సౌమ్యగ్రహముల కలయిక గురువుకు మంచిది. పగటి లగ్నమగుటచే ధరలు తగ్గును. కలహములు. బుధుడు, మన్త్రి అగుటచే సౌభాగ్యం. లగ్నమునకు గురుదృష్టిచే ధనధాన్యాది సమృద్ధి కలిగి సంవత్సరమంతయు శుభప్రదముగా నుండును. చైత్ర శు ౫ సోమవారము 22-3-1999 మొదలు వైశాఖ శు ౧ శనివారము ది 17-4-1999 వరకు పశ్చాదస్తమిత గురుమూఢమి. వైశాఖ కృ ౪ మంగళవారము ది 4-4-1999 దొల్లు కర్తరీ ప్రారంభము. వైశాఖ కృ ౧౧ మంగళవారము ది 11-4-1999 మొదలు అధికజ్యేష్ఠ శు ౧౪ శనివారము 29-5-1999 వరకు శు ౧౧ మంగళవారము 25-5-1999 వరకు నిజకర్తరీ దొల్లు కర్తరీ వుండును. అధికజ్యేష్ఠ శు ౧౨ బుధవారం ది 26-5-1999 గురు మేషరాశి ప్రవేశ ప్రయుక్త గంగానదీ పుష్కర ప్రారంభము.

జ్యేష్ఠమాసము అధికమగుటచే కలహములు, రాజ, తస్కరాది భయములు సంభవింఘును. నెయ్యి ,నూనెలు, ధాన్యము సమమైన ధరలు కలిగియుండును. నిజజ్యేష్ఠ కృ 3 గురువారము ది 1-7-1999 మొదలు బృహస్పతి మధ్యమానముచే రాశి ప్రవేశముననుసరించి బార్హస్పత్యమానాబ్దము "నందన" సంవత్సర ప్రారంభము. అప్పటినుంచి ప్రజలకు ఫలాదిసంచయములచే భూమి ఆనందమునిచ్చును. కాని అశ్వములకు, కాశధాన్యమునకు హాని సంభవించును. నిజజ్యేష్ఠ శుద్ధ (దశమీ) మంగళవారము (చిత్రా) 22-6-1999 రాత్రి 9-10 ని॥లకు రవి ఆర్ద్రా ప్రవేశము సస్యము వృద్ధిగా వుండును. కాని రాజకీయ కలహములు, రాజకీయ నాయకులకు ప్రమాదము సంభవించును. ఆషాఢ కృ 30 బుధవారము ది 11-8-1999 రాహుగ్రస్త సూర్యగ్రహణము సంభవించునని తెలియుచున్నది. ఇది అన్ని ప్రదేశములకు గోచరించదు. గోచరించిన ప్రాంతీయులు స్నానదానాదులు జరుపుకొనవలెను. ఆషాఢ శు ౫ శనివారము ది 17-7-1999 పగలు 12-12 ని॥లకు రవి, పునర్వసు 4వ పాదములో కర్కాటకరాశిలో ప్రవేశించును. దక్షిణాయన పుణ్యకాలము, పుష్య శు ౮ శుక్రవారము 14-1-2000 తెల్లవారుఝాము గం॥ 3-25 ని॥లకు రవి ఉత్తరాషాఢా నక్షత్రం 2వ పాదములో మకరరాశిలో ప్రవేశించును. రాత్రివూట ప్రవేశించుటచే మరుసటిరోజున శనివారము 15-1-2000 ఉదయము నుంచి ఉత్తరాయణ పుణ్యకాలము. పుష్య కృష్ణ 30 శనివారము 5-2-2000 శ్రవణ, వ్యతీపాతయోగము ననుసరించి, హేమాద్రి, స్కాందపురాణ వచనములచే అర్ధోదయ పుణ్యకాలము. భాద్రపద కృ౯ ఆదివారము 3-10-1999 హరిశంకరయోగము (అలభ్యయోగము) సంభవించును. చైత్రమాసములో మీనరాశిలో చతుర్గ్రహకూటమి. వైశాఖమాసములో మేషరాశిలో చతుర్గ్రహకూటమి. ఆషాఢమాసములో కర్కాటకరాశిలో త్రిగ్రహకూటమి. భాద్రపదమాసములో సింహరాశిలో త్రిగ్రహకూటమి సంభవించును. కాలనామకమేఘుడు దక్షిణ దిక్కున ఉత్పత్తి. భూవాహకుడు కర్కోటకుడు. సంవత్సరాదినుంచి 22-6-1999 వరకు పశుపాలకుడు గోపాలుడు. 22-6-1999 నుంచి సంవత్సరాంతము పశుపాలకుడు యముడు. చతురాఢం, 4 తూములర్షము. 7 వీసములపంట కలిగి ప్రజలు సుఖించెదరు.

స్వస్తి సర్వేషాం సమస్త సన్మంగళాని భవంతు.

దైవజ్ఞ వంశావళి

శ్రీశైలప్రాంత దేశేషు గ్రామాష్టక మభూత్పురా ।
ఉమామహేశ్వరపురం వెంకటాపుర మిత్యపి
జగన్నాధపురం చైవ జంగమేశపురం తధా ।
అంబాపురాది గ్రామేషు సంస్థితా లంక వంశజా:
తస్మిన్కొండి న్యాన్వవాయే శ్రీ గిర్యాఖ్య స్సుధీర్బుభౌ ।
శ్రీశైలస్థ స్తవశ్చక్రే మల్లికార్జున మీశ్వరం ॥
భ్రమరాంబాం భగవతీం స్తుత్వాప్రాప వరాన్ బహూన్ ।
పూర్ణవిద్యా ప్రవీణశ్చ ॥ బభూవ ప్రధితో భువి ॥

శ్రీమద్వేంకట గిర్యాఖ్య రాజధాన్యాస్త్వవాప్య సః ।
అగ్రహారాష్టకం రాజ్ఞః పరాన్నీ్య యాం స్తుతోషచ ।
తత్సూను రాసీన్మహనీయ కీర్తిః కులేశ్వరః పండిత సార్వభౌమః
తత్పుత్ర ఏవాభిజనైశ్చ సేవ్యః నృసింహశాస్త్రీ నిఖిలాగ మజ్ఞః ॥

శ్రీమాన్విదాన్నృసింహో నరపతి మణిభి శ్లాఘనీయ ప్రభావః । వాగ్మీ సర్వేషు శాస్త్రేష్వసి నిపుణ మతిర్బ్రహ్మ విత్సత్యవక్తా। లోకేయం పూజనీయః ప్రియతమ సుగుణైర్లంక వంశాబ్ధిసోమః ॥ తత్పుత్రో మల్లికేశో విబుధగణనుతో మంత్ర తంత్రాది మూర్తిః । పట్టాభిరామ గణకోభువితత్త నూజః । విద్యాసు రత్న ఖనిరాత్తపుమర్ధ సారః యజ్వాసీ ద్విబుధ స్తదాత్మజ సుధీ శ్రీవేంకటేశాభిధః కృష్ణానదీ జలవిగాహిత పావనాత్మా తత్తీరవాసి నరస్సైః పరిపూజితశ్చ । షడంగవిత్ సకల సద్గుణ సన్నివిష్టో శ్రీమంతు రాజాంకిత భూపపోష్యః తత్ర వ్రజే గణితకోవిద వేంకటేశః విభ్రాజతేదివి తధా ప్రపితా మహోద్యైః ।

తత్పుత్రేణ యధాశాస్త్రం సూర్యసిద్ధాంత సమ్మతం ఆంధ్రీయం క్రియతే సమ్యక్ పంచాంగం ప్రతివార్షికం శ్రీ గురోరాజ్ఞయా సమ్యక్ సుబ్రహ్మణ్యేన శాస్త్రిణా। తత్పుత్రైశ్చ ప్రమాథ్యబ్ద పశ్చాంంఙ్గం ప్రతి పాదితం ॥

మన భారతీయ సంస్కృతిలో వేద వాఙ్మయము చాలా గొప్పది. అది ఋక్, యజుస్సు, సామ, అధర్వణములను 4 వేదములలో మానవుని ఉనికికి అగ్రగణ్యముగా పరిగణింప బడు చున్నది.

ప్రత్యక్షేణాను మిత్యావా । యస్తూ పాయోనలభ్యతే ।
ఏతం విదంతి వేదేన తస్మా ద్వేదస్య వేదతా ।

ప్రత్యక్షానుమానాదులచే తెలియబడని దానిని తెలియచేయునది వేదం. దీని అర్ధబోధకు షడంగముల జ్ఞానము అవసరము. షడంగములు - శిక్షా, వ్యాకరణం, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పము అనునవి, మానవుని నిత్య జీవనమునకు పాదములు, చేతులు, ముఖము, నాసికా, నేత్రములు, శ్రోత్రములు అను ఆరు అంగములు ఏ ప్రకారము ముఖ్యావసరమో అనుభవముగా ప్రతి ఒక్కరికి తెలుసు. ఇచ్చట శిక్షాది షడంగములను వేద వాఙ్మయము యొక్క పాదాది స్థానములుగా పూర్వాచార్యులు వర్ణించిరి.

"చందః పాదౌ శబ్దశాస్త్రం చ వక్త్రం । కల్పం పాణీ జ్యోతిషం చక్షుషీ చ
శిక్షాఘ్రాణం శ్రోత్రముక్తం నిరుక్తం । వేదస్యాంగా న్యాహు రేతాని షట్చ ॥"

వేదవాఙ్మయముకు ఛందస్సు పాదస్థానముగాను, వ్యాకరణం ముఖముగాను, కల్పము కరస్థానముగాను, జ్యోతిషము నేత్రస్థానముగాను, శిక్షా నాసికా స్థానముగా, నిరుక్తము శ్రోత్రముగాను షడంగములను వర్ణించిరి.

జ్యోతిశ్శాస్త్రం మహాపుణ్యాం । ప్రత్యక్ష మపిగోపితం
చంద్రార్కౌ సాక్షిణౌ తత్ర.। శ్రౌత స్మార్తాది సాధనం
స్వయం స్వయం భువాసృష్టం । చక్షుర్భూతం ద్విజన్మనాం
వేదాంగ జ్యోతిషం బ్రహ్మ । సమం వేదై ర్వినిసృతం
స్కంధ త్రయాత్మకం శాస్త్రం । ఆద్యం సిద్ధాంత సంజ్ఞకం
ద్వితీయం జాతక స్కంధం । తృతీయం సంహితాహ్వాయం ॥

జ్యోతిశ్శాస్త్రము మహాపుణ్యమైనది. ప్రత్యక్షమైన దైనప్పటికి రహస్యమైనది. దీనికి సూర్య చంద్రులు సాక్షిభూతులు. శ్రౌత స్మార్త కర్మలకు సాధనమైనది. బ్రహ్మచే సృష్టమై ద్విజులకు నేత్రమైనది. వేదాంగమైన ఈ జ్యోతిషము వేదములతో అప్రయత్నముగా వెడలినది. 3 స్కంధములతో నున్న ఈ శాస్త్రములో మొదటిది సిద్ధాంతము, రెండవది జాతక భాగం, మూడవది సంహితాభాగం. ఈ జ్యోతిశ్శాస్త్రమును ప్రచురింపచేసిన వారిలో సూర్యుడు మొదలైన 18 జ్యోతిశ్శాస్త్రా చార్యులు తెలియబడుచున్నారు.

"సూర్యః పితామహో వ్యాసో । వసిష్ఠోఽత్రిః పరాశరః"
కశ్యపో నారదో గర్గో । మరీచి ర్మను రంగిరాః
లోమశః పౌలిశ్చైవ । చ్యవనో యవనో మనుః
శౌనకోష్టా దశ్చైతే । జ్యోతిశ్శాస్త్ర ప్రవర్తకాః ।"

ఈ జ్యోతిశ్శాస్త్ర ప్రవర్తకులలో సూర్యుడు ప్రథమ గణనీయుడు. సూర్యప్రోక్తమైన సూర్య సిద్ధాంతము పరమ ప్రమాణముగా స్వీకరించి ఈ పంచాంగము నందలి తిధ్యాదులు, వ్రతాదులు నిర్ణయించబడినవి. సూర్య సిద్ధాంత ప్రాధాన్యతను శ్రీకాళిదాస మహాకవి జ్యోతిర్విదాభరణ గ్రంథము నందు వివరించెను.

"శ్రీసూర్య సిద్ధాంత మతోద్భవార్కాత్ సాధ్యౌతిథీ తౌ । అధిక క్షయాఖ్యౌ మాసౌ గ్రహ జ్ఞైః గణితం తథాన్యత్ సాధ్యం సదా యద్యపితద్గ్ర హాద్యం స్థూలం సదా బ్రాహ్మ మతం నిరుక్తం ఆదిత్య సిద్ధాంత భవం చ సూక్ష్మం।" సూర్య సిద్ధాంతము సూక్ష్మమైనదనియు తిథి వృద్ధి క్షయములను సూర్య సిద్ధాంత గణితముచే సాధించవలెనని స్పష్టముగా నిర్వచించి వృద్ధి క్షయముల నిర్వచనము చేసెను.

"వృద్ధిక్షయేస్తః పరమే తిథిస్సదా వ్యర్ధారసాః సాంఘ్రి రసాశ్చనాడికాః సనేమతర్కాః సపదర్ణవాస్తు" భేనిస్త్రింశ దేషే ద్విరదాయుజే క్రమాత్॥

తిథివృద్ధి ౫-౩౦ ఘటికలు	నక్షత్ర క్షయం ౪-౧౫
తిథిక్షయము ౬-౧౫	యోగవృద్ధి ౧-౪౦
నక్షత్ర వృద్ధి ౬-౩౦	యోగక్షయము ౮-౦

ఘటికలు అని వివరించెను. దానిని ప్రమాణముగా స్వీకరించి గ్రహణాదులు దృక్సిద్ధికి తగినట్లు జ్యోతిర్గణితము, కరణ రత్నం అను గ్రంథముల ననుసరించబడినవి.

శ్రీ శృంగేరి జగద్గురు శ్రీ సచ్చిదానంద శివాభినవ నృసింహ భారతీస్వామి వారిచే 1910 సం॥లో నిర్ణయించబడిన దృక్సంస్కార పరిష్కార పత్రికా ప్రకారము వ్రాయబడినది. కొందరు గణకానందమును, మరికొందరు గ్రహలాఘవమును, కొంతమంది "జ్యోతిస్సిద్ధాంత సార సంగ్రహము" ను, కరణరత్నమును దృక్సిద్ధికి గ్రహించుచున్నారు. గ్రంథభేద స్వీకరణచే గురు, శుక్రాస్తాదులలో భేదమేర్పడి ప్రజలలో దినభేదము గమనించబడి సందేహాస్పదమగుచున్నది. వర్జ్యకాలముల విషయములో కొందరు మూలా నక్షత్రమునకు ఒకే వర్జ్యము వ్రాయుచున్నారు. మరికొందరు మూలా నక్షత్రముకు రెండు వర్జ్యములు వ్రాయుచున్నారు. పూర్వము రాజమండ్రిలో సభ జరిపి "మూలాత్యాజ్యద్వయ సందేహ నివృత్తి" అను గ్రంథము ప్రచురితమైనది. (అతి ప్రాచీనము - శిధిలావస్థలో నున్నది) దీని ననుసరించి మూలా నక్షత్రమునకు ఒకే వర్జ్యం వ్రాయబడుచున్నది. అన్నియు పరిశీలించి కార్యాకార్య వ్యవస్థలో "తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే । కార్యా కార్య వ్యవస్థితౌ" అను సూక్తి ననుసరించి శాస్త్రోక్తముగా ఈ పఞ్చాఙ్గము వ్రాయబడినది.

అబ్దాధికృత్యము

అబ్దాదౌ బంధు సంయుక్తో । మంగళ స్నాన మాచరేత్
వస్త్రైరాభరణైర్దేహ మలం కృత్య తత శ్శుచిః ॥
ఆదిత్యాది గ్రహాన్సర్వా న్విప్రాన్సమ్యక్ప్ర పూజయేత్ ।
క్షౌరాభ్యంగం స్నానమాదౌచ కృత్వా । పీయూషోత్థం పారిభద్రస్యపత్రం
భక్షే త్సౌఖ్యం మానవో వ్యాధినాశం । విద్యాయుశ్శ్రీర్లభ్యతే వర్షమూలే ॥

సంవత్సరాది రోజున మంగళస్నాన మాచరించి, వేపపువ్వు భక్షించిన సౌఖ్యము కలుగును. వ్యాధులు నివారింపబడి, విద్యా, ఆయుర్దాయము, ధనము పొందబడును. వేపపువ్వు భక్షించునపుడు చెప్పవలసిన మంత్రం.

"శతాయు ర్వజ్ర దేహాయ - సర్వ సంపత్కరాయ చ ।
సర్వా రిష్ట వినాశాయ - నింబకం దళ భక్షణం ।"

ఈ మన్త్రము పఠించుచూ వేపపువ్వు భక్షించిన అరిష్టములు పోవును.

పఞ్చాఙ్గ శ్రవణ ఫలము

పఞ్చాఙ్గ నిర్వచనము :-

తిథి ర్వారం చ నక్షత్రం యోగః కరణ మేవ చ
పఞ్చాఙ్గ మితి జానీయా ల్లోక సాధన కారణం ।
తిథేశ్చ శ్రియమాప్నోతి వారాదాయుష్య వర్ధనం
నక్షత్రాద్ధరతే పాపం యోగాద్రోగ నివారణం
కరణాత్కార్య సిద్ధిశ్చ పఞ్చాఙ్గ స్య ఫలం త్విదం ।
కాలవిత్కర్మ కృద్ధీమాన్ దేవతానుగ్రహం లభేత్ ॥
తిధివార ర్ధయోగానాం శ్రవణాత్కరణస్య చ
వృద్ధింయాంతి జనాస్సంప । దాయుః పుణ్య యశోముదాం ॥
పఞ్చాఙ్గ శ్రవణాత్ప్రాణ భృతాం పాపం వినశ్యతి
పాప ప్రణాశాద్గీర్దేవీ । భార్గవీ చ ప్రసీదతి ॥

తిథి, వారము, నక్షత్రము, యోగము, కరణము అనునవి పఞ్చాఙ్గము అను పేరుతో వ్యవహరింపబడును. తిథిజ్ఞానము వలన ఐశ్వర్యము, వారజ్ఞానం వలన ఆయుర్వృద్ధి, నక్షత్రజ్ఞానము వలన పాపనివారణం, యోగజ్ఞానము వలన రోగనివారణము, కరణజ్ఞానము వలన కార్యసిద్ధి కలుగును.

జనులు పఞ్చాఙ్గ శ్రవణం చేసి సంపత్, ఆయుస్సు, పుణ్యము, కీర్తి, సంతోషముల వృద్ధిని పొందుదురు. పఞ్చాఙ్గశ్రవణం వలన ప్రాణధారుల పాపము నశించును. పాపనాశనము వలన వాగ్దేవత, లక్ష్మీదేవత అనుగ్రహించెదరు.

లక్ష్మీః స్యాదచలా తిథి శ్రవణతో వారాత్తథా యుశ్చిరం
నక్షత్రం కృత పాప తాప శమనం యోగో వియోగా పహః
సర్వాభీష్టకరం తదైవ కరణం పంచాంగ మేవం స్ఫుటం
శ్రోతవ్యం గణ కాననా ప్రతిదినం శ్రేయస్కరం సిద్ధిదం ॥

తిథి శ్రవణము వలన అచలమైన లక్ష్మీ సంపద కలుగును. వార శ్రవణము వలన ఆయురభివృద్ధి, నక్షత్ర శ్రవణము వలన చేసిన పాప, తాపములు శమించును. యోగ శ్రవణము వలన అన్ని అభీష్టములు సమకూరును. ఇట్టి ఫలము లిచ్చు పఞ్చాఙ్గమును ప్రతిరోజు గణకుని నుండి వినుట శ్రేయస్కరము, సిద్ధులనిచ్చును.

శ్రీ ప్రమాథినామ సంవత్సర పంచాంగ పీఠికా

వాగీశాద్యా స్సుమనసః । సర్వార్థానా ముపక్రమే
యం నత్వా కృతకృత్యాస్స్యుః తం నమామి గజాననం ॥

బ్రహ్మాది దేవతలు మంచి మనస్సుగలవారై సమస్త కార్యముల ప్రారంభమున యే గజాననునికి నమస్కరించి కృతకృత్యులగుచున్నారో ఆ గజాననునికి నమస్కరించుచున్నాను.

త్రిమూర్తి, త్రిశక్తి, గురు గణపతీత్యాది సమస్త దేవతా ధ్యానము

శ్లో॥ "నిర్విఘ్నార్థ ముపాస్మహే శివ మజం విష్ణుం శివాం భారతీం
లక్ష్మీం విఘ్నసభీం గురుం గణపతిం నందీశ్వరం భైరవం ఆదిత్యేందు
మహీజ సౌమ్య గురు శుక్రా, ఉర్కాత్మజా, ఉహి ధ్వజాన్
ఇంద్రా, గ్న్యర్కసుతా, ఉసురాం, బుప మరు ద్యక్షేశ్వరో, మాపతీన్"
శ్రీ కల్యాణ గుణావహం రిపుహరం దుస్స్వప్నదోషా పహం ।
గంగా స్నాన విశేష పుణ్య ఫలదంగోదాన తుల్యం నృణాం।
ఆయుర్వృద్ధిదముత్త మం శుభకరం సంతాన సంప్రత్ప్రదం
నానా కర్మసుసాధనం సముచితం పంచాంగ మాకర్ణ్యతాం॥

అచింత్యావ్యక్త రూపాయ । నిర్గుణాయ గుణాత్మనే
సమస్త జగదార । మూర్తయే బ్రహ్మణేనమః ।

సమస్త జగత్తుకు ఆధారమూర్తి అయిన బ్రహ్మ "అచింత్య" ఊహించలేనివాడు; "అవ్యక్త" కనుపించనివాడు; గుణములు లేనివాడు; గుణస్వరూపుడు; అట్టి బ్రహ్మకాల స్వరూపునికి నమస్కారము.

లోకానా మన్త కృత్కాలః కాలోన్యః కలనాత్మకః
సద్విధా స్థూల సూక్ష్మత్వాత్ । మూర్తశ్చా మూర్త వుచ్యతే ॥

కాలము రెండు విధములు. అంతకాలము, గణన చేయుకాలము. మరి రెండు విధములు స్థూలము, సూక్ష్మము. స్థూలకాలమును 9 ప్రమాణములుగా స్వీకరించి 4తో వ్యవహరించుచున్నాము.

బ్రాహ్మం దివ్యం తథా పిత్ర్యం । ప్రాజాపత్యం చ గౌరవం,
సౌరశ్చ సావనం చాంద్ర । మార్క్షం మానాని వైనవ ॥
చతుర్భి ర్వ్యవహారోత్ర । సౌర చాంద్రర్క్ష సావనైః
బార్హస్పత్యేన షష్ట్యబ్దం । జ్ఞేయం నాన్యైస్తు నిత్యశః ।

1. బ్రాహ్మ, 2. దివ్య, 3. పిత్ర్య, 4. ప్రాజాపత్య, 5. గౌరవ, 6. సౌర, 7. సావన, 8. చాంద్ర, 9. ఆర్క్ష అను భేదములు. సంకల్పము నందు ఆయా కార్యముల యందు ఉపయోగించుచూ, నిత్య వ్యవహారముకు 4 ను స్వీకరించు చున్నాము. 1. సౌర, 2. చాంద్ర, 3. సావన, 4. ఆర్క్ష నక్షత్ర మానములను, నక్షత్ర మానము 60 ఘటికలు, 24 గంటలు సూర్యోదయము నుంచి సూర్యోదయము వరకు. వార ప్రవృత్తి "ఉదయా దుదయం భానోర్భూమిసావన వాసరః." ఉదయాస్తమయములు దేశభేదముచే మారును.

భూవృత్త పాదవివరా । స్తాశ్చాన్యోన్యం సమాశ్రితాః
భద్రాశ్వోపరిగః కుర్యాత్ । భారతేతూదయం రవిః
రాత్ర్యర్థం కేతు మాలేతు । కురావస్త మయంత థా ॥

1	2	3	4
ఉదయం	మధ్యాహ్నం	అస్తమయం	అర్ధరాత్రి
భారతదేశం	భద్రాశ్వవర్షం	కురువర్షం	కేతుమాలావర్షం

భారతాదిషు వర్షేషు । తద్వదేవ పరిభ్రమన్
మధ్యోదయార్ధ రాత్ర్యస్త । కాలాన్ కుర్యాత్ ప్రదక్షిణం ॥

భూవృత్తము 360 డిగ్రీలు ప్రతి 90 డిగ్రీలలో గల భేదములు

ఉదయం మధ్యాహ్నం అస్తమయం అర్ధరాత్రి

శ్రీ గురోరాజ్ఞయా సమ్యక్, సుబ్రహ్మణ్యేనశాస్త్రిణా, తత్పుత్రైశ్చ. ప్రమాద్యబ్ద పంచాంగం ప్రతి పాదితం॥

అథాస్మిన్ భారత వర్షే లోక వ్యవహారార్థం చంద్రమానాబ్దోగ్రాహ్యః చాంద్రమానేన ప్రమాథినామ చైత్ర శు ౧ గురువారం ది 18-3-1999 ప్రభృతి ఫాల్గుణ కృ 30 మంగళవారం ది 4-4-2000 ప్రమాథినామ సంవత్సరః

ఈ భారత దేశమునందు లోక వ్యవహారము కొరకు చాంద్రమానాబ్దము ననుసరించవలెను. చాంద్రమానముచే చైత్ర శు ౧ గురువారము 18-3-1999 ప్రభృతి ఫాల్గుణ కృ 30 మంగళవారం ది 4-4-2000 వరకు ప్రమాథినామ సంవత్సరము.

శేషాచలస్య దక్షిణదేశే సౌరమానాబ్దోగ్రాహ్యః : సౌరమానేన చైత్ర కృ ౧౩ బుధవారం 14-4-1999 ప్రభృతి ప్రమాథినామ సంవత్సరః.

తిరుపతికి దక్షిణ దేశమున సౌరమానాబ్దమును గ్రహించవలెను. సౌరమానముచే చైత్ర కృ ౧౩ బుధవారము ది 14-4-1999 మొదలు ప్రమాథినామ సంవత్సరము.

వింధ్య స్సోత్తరదేశే బార్హ స్పత్యమానాబ్దోగ్రాహ్యః బార్హస్పత్యమానేన నిజజ్యేష్ఠకృ ౩ గురువార పర్యంతం 1-7-99 ఖరనామ సంవత్సరః, తత్ప్రభృతి నందననామ సంవత్సరః.

వింధ్యకు, నాగపూర్‌కు ఉత్తరదేశమున బృహస్పతి మధ్యమ రాశిప్రవేశముననుసరించి బార్హస్పత్య మానాబ్దమును గ్రహించవలెను. బార్హస్పత్యమానముచే నిజజ్యేష్ఠకృ 3 గురువారము 1-7-1999 వరకు ఖరనామ సంవత్సరము. అప్పటినుండి నందన నామ సంవత్సరము సర్వత్రగురూదయాబ్దోగ్రాహ్యః వైశాఖ శు ౧ శనివారం 17-4-1999 రేవతీ నక్షత్ర గురూదయేన ఆశ్వినాబ్దః. దేశమంతటా గురుస్థిత నక్షత్ర ఉదయము ననుసరించి గురూదయాబ్దమును గ్రహించవలెను. వైశాఖ శు ౧ శనివారం 17-4-1999 రేవతీ నక్షత్రములోనున్న గురూదయముచే ఆశ్వియుజాబ్దము.

అస్యసమస్త కల్యాణ భాజనస్య సకల శ్రౌత స్మార్త నిత్య నైమిత్తిక కామ్య కర్మానుస్థాన హేతు భూతస్య అద్య బ్రహ్మణః ద్వితీయ పరార్థే శ్వేత వరాహకల్పే సప్తమే వైవస్వత మన్వంతరే పురందర ఇంద్రదేవతాకే అష్టావింశతిమే కలియుగే ప్రథమపాదే, శతోత్తర పంచ సహస్ర సంఖ్యాకే పురందరదేవతాక తృతీయయుగాంతర్గత, చంద్రదేవతాక ఇదా వత్సరసం జ్ఞిత రవి గ్రహాధిప వారాహి దేవతా స్వరూప ప్రమాథినామ సంవత్సరస్య.

సమస్త కల్యాణములను పొందించునట్టియు సమస్తములైన శ్రౌత స్మార్త నిత్య నైమిత్తిక, కామ్యకర్మలనెడి కర్మలను, ఆచరించుటకు వ్రత, ఉపవాస, యాత్రలు మొదలగు సమస్త వ్యవహారములకు కారణమైనట్టియు, ఈ బ్రహ్మ యొక్క ద్వితీయ పదార్థమునందలి శ్రీ శ్వేత వరాహ కల్పములో 7వ దైనట్టియు, పురందరు ఇంద్రదేవతా సంబంధమైనట్టి వైవస్వత మన్వంతరములో 28వ మహాయుగములోని కలియుగం 1వ పాదములో 5100 సంవత్సరమై పురందరదేవతా సంబంధమైన 3వ యుగములో చంద్రదేవతా సంబంధమై ఇదావత్సరమను పేరు కలిగి రవి గ్రహాదిపత్యము గల వారాహీదేవతా స్వరూపమైన ప్రమాథినామ సంవత్సరమునకు.

కల్పాది సౌరాబ్దా :	197, 29, 49, 100
కల్పాది సావనా హర్గణము	720, 63,69,34,834
సృష్ట్యాది సౌరబ్దాః	195, 58, 85,100
సృష్ట్యాది సావనాహర్గణము	714404159418
కల్యాది సౌరాబ్దా	5100
కల్యాది సావనా హర్గణము	1863791
హరిశ్చంద్రాబ్దములు	238 24 242
నలచక్రవవర్త్యబ్దములు	136 29 949
సూర్యసిద్ధాంత ప్రారంభాబ్దములు	21 65 100
భారతాబ్దములు	5143
విక్రమార్కశకం	2055
శాలివాహనశకం	1921
ప్రభవాది	13
భారత స్వాతంత్ర్యాబ్దములు	52 & 53
భారత స్వాతంత్ర్యాది సావనాహర్గణం	18 844

ఆంగ్లేయ క్రీస్తాబ్దాః ఏ. డి. 1999 మరియు 2000

ఫసలి 1408 మరియు 1409

హిజిరా 1419 మరియు 1420

మచిలీపట్టణమునకు రేఖాంశ 81-7 ఉత్తరాక్షాంశ 16-11 లం కోజ్జయి నీ రేఖకు తూర్పు 5-21 విషువచ్ఛాయ అం 3-29 వ్యం.

చైత్ర శు ౧ గురువారం ది 18-3-1999 ఉదయ కాలమునకు సూర్యాదిమధ్య గ్రహములు.

మధ్యమ రవిః 331.00160672, మందోచ్చ 77.29448256, స్ఫుట రవి 333.1046372 గతి 0.995277 మధ్యమ చంద్రః 340.12 ఉచ్చ

298.814488 పాత 120.4081 స్పుటచంద్ర: 336.957343 గతి 12.332222 మధ్యమ కుజ: 178.1823334 స్పుట: 198.20 బుధశీఘ్రోచ్ఛ. 130.0960473 స్పుట బుధ: 336.30 మధ్యమ గురు: 351.05516 స్పుట గురు: 343-48 శుక్ర శ్రీఘ్రోచ్ఛ 62.66174534 స్పుట శుక్ర: 5-40 మధ్యమ శని: 10.4175541 స్పుట శని: 7.57 రైవత పక్షీయ మధ్యమ అయనాంశ 22.4857 ఛాయార్క అయనాంశ 24.11027355.

చాంద్ర సౌరమానాభ్యాం ప్రమాథినామ సంవత్సర ఫలం
చైత్ర శు ౧ గురువారం ది 18-3-1999 నుంచి

బలాహకానముంచంతి కుత్రచి త్ప్రచురంపయః
ప్రమాధ్యబ్దేవీత రోగాః తథాపిసుఖినోజనాః ॥
గ్రంథాంతరే॥ మధ్యమావృష్టిరర్ఘశ్చ నూనమబ్దే ప్రమాథిని॥
రాజ్యనాశోధదుర్భిక్షం తథాతస్కరతోభయం
క్వచిత్సౌఖ్యం క్వచి ద్దుఃఖం ప్రవృత్తే బ్దే ప్రమాథిని॥

మేఘములు అన్ని ప్రదేశములలో సమముగా వర్షించవు. అయినను ప్రజలు రోగబాధలు లేనివారై సుఖించెదరు. వర్షము, ద్రవ్యము మధ్యమముగా నుండును. రాజ్యనాశము, దుర్భిక్షము, తస్కరభయం సంభవించును. సుఖ, దుఃఖములు కలుగుచుండును.

బార్హస్పత్యమానేన నిజజ్యేష్ఠ కృష్ణ 3 గురువార పర్యంతం 1-7-99 వరకు
ఖరనామ సంవత్సరః తత్ప్రభృతి నందననామ సంవత్సరః
ఖరాబ్దేనిఖిలా భూపాశ్చాన్యోన్య సమరోత్సుకాః
మధ్యమా వృష్టిరత్యుగ్రరోగై ర్భూపాలయం యయుః॥
ఆనంద దా ధరా జస్రం ఫలాద్యాః ఫలసంచయైః
నందనా బ్దేZశ్వహాని స్స్యాత్ కాశ ధాన్యఫి నాశనం॥ రాజులు పరస్పరము యుద్ధాసక్తితో నుందురు. వర్షము మధ్యమముగా నుండును. ఉగ్రరోగములచే రాజులకు లయము సంభవించును. 1-7-1999 నుంచి భూమి బాగుగా ఫలించి ఆనందమునిచ్చును. అశ్వములకు హాని, కాశధాన్యము నశించును.

దేశమంతటా గురూ దయాబ్దఫలితము. 17-4-1999 నుంచి ఈ సంవత్సరము గురువు రేవతీ నక్షత్రములో ఉదయించుటచే ఆశ్వినాబ్దము నిరుటి సంవత్సరము, శతభిషా, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్రలలో గురూదయము లేనందువలన భాద్రపదాబ్దములుప్తమయినది.

అబ్దే స్యాశ్వయుజే త్యంతం సుఖిన స్సర్వజతవః
మధ్యమం పూర్వసస్యంచ సంపూర్ణ మపరం ఫలం॥

సర్వజంతువులు సుఖపడును. మొదటి పంట మధ్యమముగా ఫలించును. అపరములు సంపూర్ణముగా ఫలించును.

నవనాయక, చతుర్దశ నాయక ఫలితములు

1 రాజా గురుః - చైత్ర శు ౧ గురు 18-3-1999 అశ్వాధిపశ్చ

ద్విజాతయః కర్మరతా స్సధర్మాః । సన్మార్గగా నీతి విదోనరేంద్రాః
సుభిక్షమా రోగ్యసుఖం ప్రజానాం । సువృష్టిరబ్దాధిపతౌసురేజ్యే ॥

గురువురాజైనందున ద్విజాలు ధర్మపరులై కర్మలు చేయుదురు. రాజులు నీతివేత్తలై సన్మార్గమున నడిచెదరు. ప్రజలకు సుభిక్షము, ఆరోగ్యము సువృష్టి సుఖము కలుగును.

2 మన్త్రీ బుధః. మేష ప్రవేశము. 14-4-1999 గజాధిపశ్చ

వాయునా పీడితామేఘాః । సర్వేపాపరతా నరాః
సోమపుత్రస్యమన్త్రి త్వే । జాయ తే మధ్యమం ఫలం॥

మేఘములు వాయువుచే పీడింపబడును. మనుజులు పాపపు పనులు చేసెదరు. ఫలితము మధ్యమముగా వుండును.

3 సేనాపతిః కుజః - సింహ ప్రవేశము 17-8-1999 దుర్గేశః

వ నే Zగ్నిబాధా గ్రామే చ దుఃఖితా స్సు కలాజనాః

అత్యంత యుద్ధం భూ పానాం । బౌ మే సేనాధిపే సతి॥

వనములలోను, గ్రామములలోను అగ్నిభయములు. సమస్త ప్రజలకు దుఃఖము కలుగును. రాజులకు యుద్ధము సంభవించును.

4 సస్యాధిపతిః శనిః. కర్కాటక ప్రవేశము. 17-7-1999 గవాధిపతిశ్చ
వ్యవహారాది పః, లోహాధిపశ్చ

తిలమాషకుళత్థాని । కృష్ణధాన్యాని యాని చ

కృష్ణభూమి స్తు ఫలితా । మందేసస్యాధిపే సతి॥

నువ్వులు, మినుములు, ఉలవలు, నల్లధాన్యములు, నల్లనేల ఫలించును.

5 ధాన్యాధిపతిః గురుః. ధనుః ప్రవేశము. ది 16-12-1999 ఉష్ట్రాధిపః. రత్నాధిపశ్చ

సువృష్టి స్సర్వ దేశానాం । సర్వ సస్యసమృద్ధయః

భవంతిగావ స్సుదుమాః । గురౌధాన్యాధిపేసతి ॥

అన్ని దేశములలోను సువృష్టి కలుగును. అన్ని సస్యములు సమృద్ధిగా వుండును. గోవులు క్షీరము బాగుగానిచ్చును.

6 అర్ఘాధిపతిః కుజః. మిథునప్రవేశము. 15-6-1999 రణాధిపశ్చ

భౌమేచార్ఘపతౌస్వల్పా వృష్టి ర్వాయుసమన్వితా

క్వచిద్వృష్టిః క్వచిద్ధాన్యం । ప్రజారోగ్యం క్వచిత్క్వచిత్ ॥

వృష్టివాయువుతో కూడి స్వల్పముగా కురియును. ఒక ప్రాంతములో వృష్టి ఒక ప్రాంతములో ధాన్యము, కొన్నిచోట్ల ప్రజా Z రోగ్యముండును.

7 మేఘాధిపతిః కుజః. ఆర్ద్రా ప్రవేశము. 22-6-1999 ఖరాధిపశ్చ.

మహావాయు రనర్ఘంచ । స్వల్ప వర్షం తదాభువి

రక్తసస్యా నిజా యంతే । భౌమే మే ఘాధిపే సతి ॥

వాయువు అధికముగా వీచును. ధరలు తగ్గును. భూమిమీద వర్షము తక్కువగా నుండును. యెర్రని సస్యములు బాగుండును.

8 రసాధిపతిః. చంద్రః. తులాప్రవేశము 18-10-1999 ఛాగాధిపతిః, స్థావరాధిపశ్చ

తిల, తైల, గుడ, క్షౌద్రా । పయాంసి, దధిశర్కరాః

అర్ఘ వృ ద్ధ్యా ప్రజాయంతే । చంద్రేయది రసాధిపే ॥

నువ్వులు, నూనెలు, బెల్లం, తేనె, పాలు, పెరుగు, పంచదారలకు ధర వృద్ధి చెందును.

9 నీరసాధిపతిః । శనిః మకర ప్రవేశము. 14-1-2000 మహిషాధిపశ్చ

శృంగా శ్మపలలందారు । లోహపాత్రాణి యానిచ

అనర్ఘం యాంతి సర్వత్ర । శనౌ నీరస నాయ కే ॥

కొమ్ము, రాయి, మాంసం, కొయ్య, లోహపాత్రలు ధరలు తగ్గును.

10 పురోహితః శనిః. వృషభ ప్రవేశము. 15-5-1999 కోశాధిపః, పక్ష్యధిపశ్చ.

మధ్య సస్యార్ఘ వృష్టిశ్చ । బుద్ధి హీనాః పురోహితాః

నరాణాం సుఖ మత్యంతం । సూర్యపుత్రే పురోహితే ॥

శని పురోహితుడైనందున పురోహితులు బుద్ధి హీనులగుదురు. సస్యము, వృష్టి ధరలు మధ్యమముగా నుండును. ప్రజలకు సుఖము కలుగును.

11 పరీక్షకః శనిః. కన్యాప్రవేశము. 17-9-1999 ఛత్రాధిపః, దేవాధిపః । ఫలేశశ్చ

పరీక్షకే సూర్యపుత్రే । బుద్ధిహీనాః పరీక్షకాః

అనర్ఘమల్ప వృష్టి స్స్యాత్ । కృష్ణధాన్యసమృ ద్ధయః ॥

శని పరీక్షకుడైనందున పరీక్షకులు బుద్ధిహీనులగుదురు. ధరలు తగ్గును. అల్పవృష్టి. నల్లధాన్యములు సమృద్ధిగా పండును.

12 దైవజ్ఞః కుజః. మీన ప్రవేశము. 14-3-2000 వ్యాపారాధిపతి ద్రవ్యాధిపతి.

చోరాగ్ని, శస్త్రబాధాశ్చ । రాజానోయుద్ధకాం క్షిణః
దైవజ్ఞే భూమి పుత్రే తు । దైవజ్ఞామంద బుద్ధయః ॥

అంగారకుడు దైవజ్ఞుడైనందున దైవజ్ఞులకు బుద్ధి మందగించును. చోర, అగ్ని, శస్త్రబాధలు కలుగును. రాజులు యుద్ధము కోరెదరు.

13 గణకః రవిః. కుంభప్రవేశము. 3-2-2000 వస్త్రాధిపశ్చ.

సర్వేయుద్ధపరా భూపాః । అనర్ఘం వ్యాధి సంకులం
అన్యోన్య వైరిణ స్సర్వే । గణకే భాస్కరే సతి ॥

సూర్యుడు గణకుడైనందున రాజులు యుద్ధతత్పరులగుదురు. ధరలు తగ్గును. వ్యాధి భయము ప్రజలు పరస్పర వైరములతో నుందురు.

14 గ్రామపాలకః బుధః. వృశ్చిక ప్రవేశము. 17-11-1999 అబ్జాధిపశ్చ

గ్రామాణాం పాలకే సౌమ్యే । సుఖినో గ్రామ వల్లభాః
గ్రామాణాం సుఖమత్యంత ం రాజానోపయశాలినః

గ్రామ పాలకుడు బుధుడైనందున గ్రామ పాలకులు సుఖముగా నుందురు. గ్రామప్రజలకు సుఖము కలుగును. రాజులు నీతి తత్పరులగుదురు.

పశు నాయకః. గోపాలః. చైత్ర శు ౧ 18-3-1999 మొదలు

పశువృద్ధిస్సు భిక్షంచ । బహు సస్యార్ఘ సంపదః ।
సంపూర్ణ తృణవృద్ధిశ్చ । గోపాలే పశునాయకే ॥

గోపాలుడు పశునాయకుడైనందున పశువులు వృద్ధి చెందును. సస్యము, ధరలు, సంపద వృద్ధి చెందును. తృణము కూడా వృద్ధి చెందును.

ప్రకారాంతముచే పశునాయకుడు. ప్రేతరాజు ఆర్ద్రా ప్రవేశము 22-6-99 మొదలు. ప్రేతరాజా పశూన్హంతి । పశువులకు హాని జరుగును.

అనర్ఘ మల్పవృష్టిశ్చ । స్వల్ప క్షీరంతథా తృణం
పశుపీడా భవేన్నిత్యం । యమే చ పశునాయకే ॥

యముడు పశునాయకుడగుటవలన ధరలు తగ్గును. వర్షము స్వల్పము, క్షీరము, తృణము స్వల్పముగా నుండును. పశువులకు పీడ కలుగుచుండును.

భూ వాహకః కర్కోటకః చైత్ర శు ౧(18-3-1999) శక 1921

కర్కోటకే మహానాగే ధరణీ భారవాహకే । ధరణీ భయసంయుక్తా రాజానోయుద్ధకాంక్షిణః॥ కర్కోటకుడను నాగేంద్రుడు భూ భారము వహించుటచే భూమి భయములతో కూడి యుండును. రాజులు యుద్ధమును కోరుదురు.

1921 శకము కాలనామక మేఘః, దక్షిణదిశి ఉత్పత్తిః. నిరంతరం మహావర్షం. మధ్య దేశేమహాజలం। ఫలంతి సర్వధాన్యాని కాల మేఘ స్యలక్షణం॥ ॥ మధ్యదేశములో యెల్లపుడు వర్షము అధికముగా నుండును. సమస్త ధాన్యములు ఫలించును.

ప్రకారాంతరముచే ఫలితభేదము.

రోగ తోవికలతావ పుష్మతాం స్యాన్మిధః కలహతాక్ష్మాభృతాం
కాలనామజల దోదయోయదా । నైవ వర్షతి జలం వృషా తదా ॥

జనులకు రోగములతో వైకల్యమేర్పడును. రాజులకు పరస్పర కలహములు సంభవం. సరిగా వర్షించదు. చతురాఢం 4 తూములు.. ఆఢకం యౌవ్వన, గోపహస్త గతం.

అష్టభాగా స్సముద్రేషు పర్వతేషు తథానవ ।
త్రిభాగా అవనీ ప్రోక్తా ఏవం వర్షతి చ త్రిధా ॥

8 భాగములు సముద్రములోను, పర్వతములందు 9 భాగములు, భూమిమీద 3 భాగలు వర్షించును.

8+9+3 = 20 8/20, 9/20, 3/20.

యావ్వనేవృష్టికృత్సదా వృష్టి ఆఢో గోపాల హస్తేతు సుభిక్షం భవతి ధ్రువం ॥ సుభిక్షము॥

కందాయములు

జన్మ నక్షత్రము గాని, నామ నక్షత్రముగాని అనుసరించి ఈ కందాయ అంకెలను గ్రహించవలెను.

విషమే ష్వర్థలాభః స్యాత్ । సమేతు సమతా భవేత్
శూన్యే శూన్య మవాప్నోతి । కందాయ ఫలమీ దృశం ॥

బేసి అంకెలు అర్ధలాభము నిచ్చును. సరి అంకెలు సమఫలము నిచ్చును. సున్న వున్న ఫలము శూన్యమని తెలుసుకొనవలెను.

ఆదిశూన్యే మహావ్యాధిః । మధ్య శూన్యే మనోవ్యధా ।
అంత్యశూన్యే ఫలం స్వల్పం । త్రిశూన్యే నిష్ఫలం భవేత్ ॥

మొదటి అంకె సున్న వున్న వ్యాధి భయము. 2వ సున్న మనోవ్యధ. చివర సున్న స్వల్ప ఫలము. మూడు సున్నలు వున్న నిష్ఫలము.

నక్షత్రములు	కందాయము			సంవత్సర ఫలం	సంవత్సరాధిపతి
అశ్వనీ	4	2	4	భూషణం	శుక్రుడు
భరణి	7	0	2	రోగం	బుధుడు
కృత్తికా	2	1	0	ఆయుష్యం	చంద్రుడు
రోహిణి	5	2	3	అర్థలాభం	శనిః
మృగశిరా	0	0	1	మనస్తాపం	గురువు
ఆరుద్రా	3	1	4	రాజపూజ్యం	అంగారకుడు
పునర్వసు	6	2	2	యుద్ధం	సూర్యుడు
పుష్యమి	1	0	0	భూషణం	శుక్రుడు
ఆశ్లేష	4	1	3	రోగం	బుధుడు
మఘా	7	2	1	ఆయుష్యం	చంద్రుడు
పుబ్బ	2	0	4	అర్థలాభం	శనిః
ఉత్తర	5	1	2	మనస్తాపం	గురువు
హస్త	0	2	0	రాజపూజ్యం	అంగారకుడు
చిత్రా	3	0	3	యుద్ధం	సూర్యుడు
స్వాతీ	6	1	1	భూషణం	శుక్రుడు
విశాఖ	1	2	4	రోగం	బుధుడు
అనూరాధా	4	0	2	ఆయుష్యం	చంద్రుడు
జ్యేష్ఠా	7	1	0	అర్థలాభం	శనిః
మూల	2	2	3	మనస్తాపం	గురువు
పూర్వాషాఢా	5	0	1	రాజపూజ్యం	అంగారకః
ఉత్తరాషాఢ	0	1	4	యుద్ధం	సూర్యః
అభిజిత్				భూషణం	శుక్రః
శ్రవణం	3	2	2	రోగం	బుధః
ధనిష్టా	6	0	0	ఆయుష్యం	చంద్రః
శతభిషం	1	1	3	అర్థలాభం	శనిః
పూర్వాభాద్ర	4	2	1	మనస్తాపం	గురుః
ఉత్తరాభాద్ర	7	0	4	రాజపూజ్యం	కుజః
రేవతి	2	1	2	యుద్ధం	సూర్యః

ఈ సంవత్సరం అధిక జ్యేష్టము వరకు 21-5-1999 వరకు మఘావృద్ధి ఆశ్రేష క్షీణము. సస్యహాని దుర్భిక్షము. ధరలు తగ్గును. వర్షా Z భావము. అధిక జ్యేష్టము 21-5-1999 నుంచి ఆశ్రేషా వృద్ధి. మఘా క్షీణము. సస్యవృద్ధి సుభిక్షము ధరలు పెరుగును. సువృష్టి

రాజపూజ్యావమానములు, ఆదాయ వ్యయములు.

రాసులు	పూజ్యం	అవమానం	ఆదాయం	వ్యయం
మేషం	2	4	11	5
వృషభం	5	4	5	14
మిథునం	1	0	8	11
కర్కాటకం	4	0	2	11
సింహం	0	3	5	5
కన్యా	3	3	8	11
తులా	6	3	5	14
వృశ్చికం	2	6	11	5
ధనుస్సు	5	6	14	11
మకరం	1	2	2	8
కుంభం	4	2	2	8
మీనం	0	5	14	11

సర్వరాశి పూజ్యం 33 అవమానం 38 ఆదాయం 87 వ్యయం 114 అవమానము 5 సంఖ్య అధికము. 27 సంఖ్య వ్యయము.

సౌరమానార్ఘః

మేషమాసం	14-4-99	ఈ 5 మాసములు అత్యర్ఘ ధరలు అధికము ధ్రువకము 1
కన్యామాసం	17-9-99	
వృశ్చికమాసం	17-11-99	
ధనుర్మాసం	16-12-99	
కుంభమాసం	13-2-2000	
వృషభమాసం	15-5-99	ఈ 5 మాసములు శూన్యార్ఘ ధరలు తగ్గును ధ్రువకం 0
మిథునమాసం	15-6-99	
సింహమాసం	17-8-99	
మకరమాసం	14-1-2000	
మీనమాసం	14-3-2000	
కర్కాటకమాసం	17-7-99	ఈ రెండు మాసములు సమార్ఘ ధరలు సమము ధ్రువకము 2
తులామాసం	18-10-99	

చాంద్రమానార్ఘః

చైత్రం	19-3-99	సమార్ఘ	ఆశ్వియుజం	10-10-99	సమార్ఘ
వైశాఖం	17-4-99	శూన్యార్ఘ	కార్తీకం	9-11-99	సమార్ఘ
అధికజ్యేష్ఠ	16-5-99	అత్యర్ఘ	మార్గశిరం	9-12-99	సమార్ఘ
నిజజ్యేష్ఠం	15-6-99	అత్యర్ఘ	పుష్యం	8-1-2000	సమార్ఘ
ఆషాఢం	14-7-99	సమార్ఘ	మాఘం	7-2-2000	సమార్ఘ
శ్రావణం	12-8-99	సమార్ఘ	ఫాల్గుణం	7-3-2000	అత్యర్ఘ
భాద్రపదం	11-9-99				

చాంద్ర తిథి వార నక్షత్రయోగ పంచక ఫలితము

అధికజ్యేష్ఠ శుద్ధ పాడ్యమి ఆదివారము 16-5-1999

దుర్భిక్ష యుద్ధామయ భీతయశ్చ
నృపాస్స దా క్రోధముఖాః ప్రమత్తాః
సస్యాని మధ్యాని భవన్తి భూమౌ
జ్యేష్ఠాదియుక్తే యదిభానువాసరే ॥

దుర్భిక్షము, యుద్ధము, రోగభయములు, రాజక్రోధములు. రాజుల ప్రమత్తత, సంభవించును.

సస్యములు మధ్యముగా ఫలించును. నిజజ్యేష్ఠ పాడ్యమి సోమవారము 14-6-1999.

I సుభిక్షం క్షేమమారోగ్యం వృష్టిస్సస్యవివర్ధనం
ఆనంద నిరతాధాత్రీ జ్యేష్ఠా దౌ చేందువాసరే ॥
సుభిక్షము, క్షేమము, ఆరోగ్యము, వృష్టి, సస్యవృద్ధి, భూమి, ఆనందముతో ప్రకాశించును.

II ఆషాఢశుద్ధ పంచమీ శనివారం 17-7-1999 తాపము

III ఆషాఢశుద్ధ నవమీ స్వాతీ యుక్త ఫలము 21-7-1999
ఆషాఢ శుక్ల పక్షేతు నవమీ స్వాతిసంయుతా
వాయుస్సర్వత్ర సంవాతి భూమౌ బీజం నవాపయేత్ ॥
నవమీ స్వాతి కలయికవలన వాయువు బాగా వీచును, భూమియందు విత్తనములు చల్లకూడదు.

IV ఆషాఢ కృష్ణ రోహిణి యుక్త దశమీ, ఏకాదశీ తిథిఫలము. 6-8-1999 & 7-8-1999.
ఆషాడ కృష్ణ పక్షేతు దశమీ రోహిణీయుతా ।
సర్వసస్యసమృద్ధి స్స్యాత్ ఏకాదశ్యాంతు మధ్యమం॥
సర్వసస్యములు సమృద్ధిగా వుండును. మధ్యమ ఫలితము.

V పుష్య బహుళ అమావాస్యా శనివార ఫలం 5-2-2000.యుద్ధము
హేమాద్రౌ స్కాందేచ విష్ణుర్ఘభాన్వర్క సుతాన్వితామా ।
పౌషాంతగాభూతయుగాగ్నియుగ్మా అర్ధోదయ స్సగ్రహలక్షతుల్యోత
ధైవ సోమేచమహోదయ స్యాత్. ఈరోజు అర్ధోదయము

మేష సంక్రాంతి

ఈ సంవత్సర చైత్ర కృష్ణ ౧౩ బుధవారము. ది 14-4-1999 పగలు గం 11-55 ని॥లకు ఘ ౧౫-౧౨ విఘ ల కు రవి అశ్వనీ నక్షత్రము 1వ పాదములో మేషరాశిలో ప్రవేశించును. ప్రవేశకాలమునుంచి విషువత్పుణ్యకాలము. సౌరసంవత్సరాది. "దివాచేన్మేస సంక్రాంతిః. అనర్ఘకలహప్రదా" ధరలు తగ్గును. కలహము బుధవారమగుటచే సౌభాగ్యము, అతివృష్టి, అనర్ఘవృద్ధి. ౧౩ తిథిఫలం జయమునిచ్చును. ఉత్తరాభాద్ర నక్షత్రఫలము. వృష్టి, ఐంద్రయోగఫలము, ఇంద్రపదవీప్రాప్తి, వణజికరణఫలము ధనధాన్యార్ఘ కృత్సదా. ధరలు బాగుండును. విశేషఫలితము ఫలితాంశములో జగర్లగ్నమునకు వ్రాసినవి 2వ పేజీలోనివి గ్రహించవలెను. ఇవి ద్రావిడ, గౌడ దేశములకు బాగుగా వర్తించును. ఏప్రిల్ 27 భరణి నక్షత్రచారము, సుభిక్షము. మే 11 కృత్తికా, ఈతిబాధలు 25 రోహిణి సస్యవృద్ధి జూన్ 8 మృగశిరా మనోజయము.

ఆరుద్రా ప్రవేశము

నిజజ్యేష్ఠ శుద్ధ 10 మంగళవారం 22-6-1999 రాత్రి గం॥ 9-10 ని॥లకు మకర లగ్నములో రవి ఆరుద్రా నక్షత్రములో ప్రవేశించును. ఈతిబాధలు 1 1/2 నెల వర్షము. దశమీ తిథి ఫలము శుభము. మంగళవార ఫలితము వృష్టివినాశనము. రాజులకు శస్త్రబాధలు సంభవించును. ధరలు తగ్గును. చిత్రా నక్షత్ర ఫలము చిత్ర ధాన్యమును ఇచ్చును. శుభము వరివ్యయోగ ఫలితము ధర్మార్థముల నాశం. ధరలు తగ్గును. రాజులు పీడింపబడుదురు. తైతుల కరణ

	గు 3 శ 6		ర 9
	ఆరుద్రా ప్రవేశం 22-6-1999		బు 4 శు 10 రా 10
కే 4 ల 3	రాత్రి 9-10 ని॥లకు		
		కు 7	చ 6

ఫలితము శుభమునిచ్చును. రాత్రిపూట ప్రవేశమగుటచే సస్యము వృద్ధిగా వుండును. బహునన్య నంవత్ భరణ్యాది షణ్మండలములలో తృతీయమండలమగుటచే వృష్టినాశనము. కుజమహాదశా గుర్వంతరశేషం 0-3-28 కుజగురుల ప్రభావము బాగున్నది. కుజశనుల ప్రభావము కూడా బాగున్నది. ఆంధ్రదేశము, సౌఖ్యముగాను పరిపాలనా విధానములోను బాగుండును.

జులై 6 పునర్వసు 20 పుష్యమి ఆగష్ట్ 3 ఆశ్రేషా నక్షత్రచారము. సస్యవృద్ధి సుభిక్షము. ఆగష్ట్ 17 మఘ, 31 పుబ్బ సెప్టెంబర్ 14 ఉత్తర సామాన్యముగా వుండును.

కర్కాటక ప్రవేశము

ఆషాఢ శుద్ధ ౫ శనివారము ఘ ౧౬-౨౨ విఘ ది 17-7-1999 పగలు గం॥ 12-12 ని॥లకు రవి పునర్వసు 4వ పాదములో కర్కాటకరాశిలో ప్రవేశించును. ఈరోజు ఉదయమునుంచి దక్షిణాయన పుణ్యకాలము.

దక్షిణాయనమూర్తి ధ్యానము

శ్రేయసేభూయసే నిత్యం దక్షిణాయనమాశ్రయే।
భాన్వద్రథగతం చంద్రసూర్య నక్షత్ర సంవృతం॥

గొప్ప శ్రేయస్సు కొరకు దక్షిణాయన రథమును ఆశ్రయించుచున్నాను.

సెప్టెంబర్ 17 ఉత్తర, 27 హస్త, అక్టోబర్ 11 చిత్రా, 24 స్వాతి, నవంబర్ 7 విశాఖా నక్షత్రముల ప్రవేశములు. సస్యవృద్ధి, సుభిక్షమును ఇచ్చును. నవంబర్ 20 అనూరాధా, డిసెంబర్ 3 జ్యేష్ఠ, 16 మూలా ప్రవేశములు వ్యాధులు, ఈతిబాధలను కలుగచేయును. డిసెంబర్ 29 పూర్వాషాఢా సువృష్టినిచ్చును. జనవరి 11 ఉత్తరాషాఢా, 25 శ్రవణము, సువృష్టి, క్షేమము.

మకర సంక్రాంతి


సింహవాహనం

పుష్య శుక్ల ౮ శుక్రవారము తత్కాల (౯) రేవతి (అశ్వని) సిద్ధయోగము. బవకరణము. ఘ ౫౨ - ౩ విఘ. ది 14.1.2000 తెల్లవారుఝాము గం 3-25 ని॥లకు ఉత్తరాషాఢా 2వ పాదములో మకరరాశిలో రవి ప్రవేశించును. ప్రవేశకాలము రాత్రియందు నంభవించుటచే 15-1-2000 శనివారము ఉత్తరాయణ పుణ్యకాలము. సంక్రాంతి పండుగ జరుపుకొనవలెను. 14-1-2000 శుక్రవారం భోగి వృశ్చికలగ్నము. 27వ ముహూర్తము.

అస్యపురుషస్య రాక్షస నామ, చండాల హాని. నిర్మలోదక.స్నానం సువృష్టి. శ్వేతాంబరం, ఆరోగ్యం, కస్తూరి గంధం పణ్యస్త్రీ ణామరిష్టం. పున్నాగపుష్పం, యశోహాని మాణిక్యభూషణం - మణినాశనం. సువర్ణపాత్ర = దుర్భిక్షం నారికేళఫలం మహార్ఘం భుసుండి ఆయుధం క్షుద్భయం శ్వేతచ్ఛత్రం సదారోగ్యం కించిత్స్మిత చేష్టా = శుభం పూర్వదిగ్యానం క్షామడాంబరం ప్రాఙ్ముఖది గ్యానం, విరోధములు, సింహవాహనం మహాభయం. నివిష్టావస్థా అపరరాత్రి కాకనాశం శుక్లపక్షఫలం హాహాకారం జగత్సర్వం దుర్భిక్షం క్షామడాంబరం.

సింహారూప విష్టశ్చ భుసుండి ధారీ పున్నాగ శుక్లాం బరవిద్రుమాణి
కస్తూరి కాచైవ సహేమ పాత్రం అన్నం చ భుక్తించబవే వివస్వాన్॥

తిథిఫలం నృపతేశ్చయుద్ధం. నవమ్యామీతి బాధకం శనివార ఫలం భయం వింధ్యాద్వ్యాధి దుర్భిక్ష తస్కరైః వ్యాధిదుర్భిక్ష చోరభయములు సంభవించును. నృపాణాంయుద్ధం. లగ్నఫలం అల్పసుఖము 27 ముహూర్తఫలము, సంతోషము

	చ 3 గు1 శ 5		
కు 11	మకర సంక్రాంతి 14-1-2000 రాత్రి తె 3-25 కేతు శేషం 3-46 రాహ్వాంతరం 0-3-28		రా 7
కే 1 ర 10			
బు 9	శు 11 ల 8		

లగ్నములో సప్తమవ్యయాధిపతి వుండుట చాలా మంచిది. అష్టమ లాభాధిపతి బుధుని ధనస్థితి వ్యాపారములు బాగుండును. రాజ్యాధిపతి రవి, కేతువుల కలయిక మంచిది. లగ్నాధిపతి సుఖస్థితి సుఖమునిచ్చును. ధనపంచమాధిపతి గురువు, తృతీయ చతుర్ధాధిపతి శని, భాగ్యాధిపతి శని, 3 గ్రహములు షష్టస్థితి సామాన్యముగా వుండును.

ఈ సంక్రాంతి పురుషునిచే వాడబడిన వర్ణద్రవ్యములు వృద్ధినివ్వవు. ఈ సంవత్సరము వాడకూడదు.

సంక్రాంతి పురుష లక్షణం

ద్విముఖం కృష్ణవర్ణం చ స్త్రీ పుం రూపం త్రినేత్రకం ।
సప్తబాహుం త్రిపాదం చ । త్రిశిరా సింహవాహనం
భుసుండ్యాయుధ సంక్తం । లంబోష్ఠం దీర్ఘ నాసికం
లంబకర్ణం రక్తదంతం । సంక్రాంత్యాకార లక్షణం ।

ఉత్తరాయణ మూర్తి ధ్యానము

క్లేశాపనుత్తయే నిత్య । ముత్తరాయణ మాశ్రయే
దివ్యం స్యందన మారూఢం । సూర్యాది గ్రహసంయుతం ।

రెండు ముఖములు, నల్లని రంగు, స్త్రీ - పురుషాకారము, మూడు నేత్రములు, ఏడు చేతులు, మూడు కాళ్ళు, మూడు శిరస్సులు కలిగి సింహవాహనారూఢుడై భుసుండి ఆయుధమును ధరించి వేళ్ళాడు పెదిమ, దీర్ఘమైన ముక్కు, వ్రేళ్ళాడు చెవులు, ఎర్రని దంతములు కలిగిన సంక్రాంతి రూపునకు శాంతి.

ఈ సంక్రాంతి పురుషుని ఆకారములో మత భేదము కొలదిగా నున్నది.

శ్లో ॥ త్రిశిరం ద్విముఖం చైవ ।
చతుర్వక్త్రం త్రినేత్రకం । లంబకర్ణం రక్తదంతం ।
లంబభ్రూ దీర్ఘనాసికం । అష్టబాహుం ద్విపాదంచ ।
వికృతం కృష్ణవర్ణకం । శతయోజన మౌన్నత్యం ।
విస్తీర్ణం ద్వాదశస్మృతం ॥
ఏవం రూపం సవిజ్ఞేయః । సంక్రాంత్యాకార లక్షణం ॥

నాలుగు వక్త్రములు, అష్టబాహువులు, ద్విపాదములు అను భేదము నూరు యోజనముల ఎత్తు, పన్నెండు యోజనముల వెడల్పు గల సంక్రాంతి పురుషుడు. ఈ విధమైన భయంకర రూపునకు శాంతి.

శ్లో ॥ దక్షిణాయన గే భానౌ కలికాలే నరైః కృతం
పాపం మూర్తీ భవత్సర్వం బహి ర్యాత్యుత్తరాయణే. 1
సంక్రాంతి పురుషోనామ కాలాత్మా ఘోర రూపధృత్
భక్ష్యాసం పూజ్యతే యైస్తు తేషాం పాపం వినాశయేత్. 2
ఇష్టప్రాప్తి మనిష్టస్య నివృత్తిం కురుతే ధ్రువం.
సా పూజ్యా కర్షకైస్సర్వైః పశు క్షేమాయ భక్తితః 3
కలిదోష వినాశాయ గ్రామీణైర్గ్రామతో బహిః
శూన్యం దగ్ధ్వా పాయసాన్నం బలిందత్వా యథోచితం. 4
బ్రహ్మణేభ్యశ్చ దానాని దాతవ్యాని విశేషతః
దేశక్షేమః ప్రజాక్షేమః పశుక్షేమ స్తథాభవేత్. (నారదీయం) 5

దక్షిణాయనమందు జనులు చేసిన పాపమంతయు ఘోర రూపము గల నపుంసకాకృతితో ఉత్తరాయణమున వెలువడును. సూర్యుడయిన భేదము చెంది ఛాయాభేదమును కాగా రెండును చేరి సంక్రాంతి రూపమై "సూర్యాంశ" మనబడును. సంక్రాంతియు తన్ను పూజించిన వారికి పాపనివృత్తిని, ఇష్టప్రాప్తిని, అనిష్ట నివారణము నిచ్చును. వ్యవసాయ పంటల, పశు క్షేమార్థము గ్రామమునకు బయట పాయసాన్నముతో బలినిచ్చి మంటవేసి, ఇంటికి వచ్చి యధాశక్తి దానాదులు సంక్రాంతి ప్రీత్యర్థము చేయవలెను. దీనిచే దేశ, ప్రజా పశుక్షేమములు కలుగును. దక్షిణ దేశమున 3 రోజులు (భోగి, సంక్రాంతి, పశువుల పండుగ) పొంగల్ పండుగ సస్యాభివృద్ధి కుటుంబ క్షేమార్థము జరిపెదరు.

రవి జనవరి 25 శ్రవణ ప్రవేశం, ఫిబ్రవరి 6 ధనిష్ఠా 19 శతభిషం, మార్చి 4 పూర్వాభాద్రా ప్రవేశములు క్షేమ, ఆరోగ్యములనిచ్చును. రాజులు స్వస్థులు, స్వధర్మపరులగుదురు. మార్చి 17 ఉత్తరాభాద్రా 30 రేవతి ఆతంకబాధ భూమియందు పీడా.

పుష్కర నిర్ణయము

ఈ సంవత్సరం అధిక జ్యేష్ఠ శుక్లద్వాదశీ బుధవారము. ది 26-5-1999 ఉదయం గం॥ 7-52 ని॥లకు గురువు మేషరాశి ప్రవేశముచే గంగానదీ పుష్కరప్రారంభము, ప్రారంభం నుంచి 12 రోజులు స్నానదానాదులు విశేష పుణ్యము నిచ్చును.

గంగా గంగేతియో బ్రూయాద్యోజనానాం శతైరపి
ముచ్యతేసర్వ పాపేభ్యా విష్ణులోకం స గచ్ఛతి

మౌఢ్య నిర్ణయము

ఈ సంవత్సరం చైత్రశుక్ల పంచమీ సోమవారము ది 22-3-1999 సా 4-29 మొ నైశాఖ శుక్ల విదియ శనివారం ది 17-4-1999 ఉదయం గం॥ 8-18 ని॥ల వరకు, పశ్చాదస్తమిత గురుమూఢమి రేవతి నక్షత్రచారములో గురూదయము అయినందున. గురూదయాబ్దము ఆశ్వినాబ్దము.

ఈ సంవత్సర శ్రావణ శుద్ధ ౫ సోమవారము 16-8-1999 మొదలు శు ౧౫ గురువారం 26-8-1999 వరకు పశ్చాదస్తమిత శుక్రమూఢమి.

గ్రహణ నిర్ణయము

ఆషాఢ కృష్ణ 30 బుధవారము ది 11-8-1999 రాహుగ్రస్త సూర్యగ్రహణము, భారతదేశంలో ప్రాగ్భాగమైన మచిలీపట్టణ ప్రాంతమునకు దృగ్గోచరము కాదు. జ్యోతిర్గణితరీత్యా మచిలీపట్టణమునకు అక్షాంశ 16-11లకు నతియుక్తశరం, యామ్యోత్తరాంతము, స్ఫుటలంబనయుత పూర్వాపరాంతరములయోగమైన మధ్యాన్తరము, గ్రాహ్యగ్రాహక బింబైక్య దళమునుంచి పోనందున గోచరము కాదు. గ్రంధ భేదములున్నవి. జ్యోతిస్సిద్ధాంతసార సంగ్రహము వగైరాలు వాని ననుసరించి గ్రస్తాస్త సూర్యగ్రహణము వుండవచ్చు. గ్రస్తోదయ గ్రహణమునకు స్పర్శకాలము దృశ్యము కాదు. గ్రస్తాస్తమయ గ్రహణముకు మోక్షకాలము దృశ్యము కాదు. ఈ గ్రహణము పాక్షికమైనందున స్పర్శకాలమునుండి గం॥ 1-54 ని॥లు మాత్రమే పరిమితమై సూర్యాస్తమయానంతరం దృగ్గోచరము కాదు. గ్రహణ ప్రారంభం సాయంత్రం గం॥ 5-10 సూర్యాస్తమయం 6-28.

చంద్రచార ఫలము

చైత్ర, వైశాఖ, మాఘ, ఫాల్గుణములు కృష్ణపక్షము అధికమగుటచే శూద్రులకు వృద్ధి. వ్యాధ్యాదిభయము. అధిక జ్యేష్ఠ, ఆషాఢ, శ్రావణ, భాద్రపద, కార్తీకములు శుక్లపక్షము, అధికమగుటచే, ద్విజులకు క్షేమం అతివృష్టి.

నిజజ్యేష్ఠ, ఆశ్వీయుజ, మార్గశిర, పుష్యమాసములలో రెండు పక్షములు సమముగా నుండుటచే సమానమైన ఫలితం.

నిజజ్యేష్ఠ, భాద్రపద, ఆశ్వీయుజ, మాఘ, పుష్యమాసములలో, సోమ, మంగళ, శుక్ర, శని, ఆది, సోమ, ఆది, సోమలు 5 వారములు వచ్చుటచే

మిశ్రఫలము. పుష్యమాసములో మాత్రం శుక్ర, శనివార పంచకము వచ్చి మిశ్రమఫలము ఇచ్చునప్పటికి పుష్యమాస ప్రాధాన్యతచే దుర్భిక్షము.

ఆషాఢమాసములో 5 బుధవారములు వచ్చుటచే సస్యవృద్ధి, సుభిక్షము, జనసౌఖ్యము, శుభము అయినప్పటికి ఆషాఢమాస బుధవార ప్రాధాన్యతచే రసక్షయమేర్పడును.

చైత్రమాసములో 5 గురువారములు 5 శుక్రవారములు వచ్చుట సుభిక్ష, శుభ, సస్యవృద్ధి, జనసౌఖ్యములను ఇచ్చునప్పటికి) చైత్రమాసములో వచ్చుటచే దుర్భిక్షము.

వైశాఖ, అధిక జ్యేష్ఠ, కార్తీక, ఫాల్గుణమాసములలో 5 శని, ఆది, మంగళవారములు వచ్చుటచే దుర్భిక్షము, భయము, ప్రజాపీడా సంభవించును. వైశాఖములో ధాన్యమునకు ధర అధికము.

కుజాది గ్రహచార ఫలితములు

ఈ సంవత్సరము కుజుడు స్వాతీ 4వ పాదమునుంచి భరణి 2వ పాదమువరకు 7 రాసులలో సంచరించును. (బహుధాన్య సం॥లో ఆర్ద్రా నక్షత్రములో ఉదయించి ఆ నక్షత్రమునకు 10వ నక్షత్రములో వక్రించుటచే ఈ వక్రమునకు అశ్వముఖమని పేరు. "రసవృష్టి వినాశనము" రసవస్తువులలో రసం తగ్గును. వర్షము సరిగా కురియదు. మే 4 వరకు స్వాతీచారము. అప్పటినుంచి జులై 6 వరకు చిత్తానక్షత్రచారము "ధరాం సమస్తాముదక ప్రపూర్ణాం" కరోతి. వర్షము బాగుగా కురియును. గోధుమ ధర అధికం. జులై 6 నుంచి ఆగస్ట్ 5 వరకు అనావృష్టి. ఆగస్ట్ 5 నుంచి 29 వరకు విశాఖాచారము. మంచి వర్షము కురియును. ప్రత్తికి, గోధుమలకు ధర అధికము. ఆగస్ట్ 29 నుంచి సెప్టెంబర్ 19 వరకు అనూరాధాచారము సుభిక్షము, పశుపక్షిపీడా. సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 8 వరకు జ్యేష్ఠానక్షత్రచారము స్వల్పవృష్టి, రోగములు. అక్టోబర్ 8 నుంచి 26 వరకు మూలాచారము. ద్విజాలకు, క్షత్రియులకు పీడ కలుగును. పొట్టుధాన్యములకు ధర అధికము, అక్టోబర్ 26 నుంచి నవంబర్ 13 పూర్వాషాఢాచారము. వర్షములు బాగుగా కురియును. గోవులు స్వల్పముగా క్షీరమునిచ్చును. భూమి అన్నసమృద్ధి. అక్టోబర్ 8 నుంచి నవంబర్ 18 వరకు ధనుర్రాశిచారము. "గోనరాశ్వ గజసద్మసమూలం నాశమేతి నిఖిలంచ దళం వా" గోవులు, నరులు, అశ్వములు, గజములు గృహములకు నాశము సంభవించును. నవంబర్ 13 నుంచి డిసెంబర్ 1 వరకు, ఉత్తరాషాఢాచారము. సన్నధాన్యములకు నువ్వులు, నెయ్యి, మినుములకు ధర అధికమగును. డిసెంబర్ 1 నుంచి 18 వరకు శ్రవణచారము. రోగములు. అయిననూ, ధాన్యము వృద్ధిగా వుండును. వర్షాభావము. డిసెంబర్ 18 నుంచి జనవరి 4 వరకు ధనిష్ఠాచారము. ధాన్యము సమృద్ధిగా నుండును. బెల్లం, పంచదారలకు ధరలు సమము. జనవరి 4 నుంచి 22 వరకు శతభిషా నక్షత్రచారము. ఎలుకలు, పురుగులవలన ధాన్యాదులకు బాధ కలుగును. అయిననూ ధాన్యం అధికముగా ఫలించును. జనవరి 22 నుంచి ఫిబ్రవరి 8 వరకు పూర్వాభాద్రాచారము. నువ్వులు, వస్త్రములకు, నూలు, ప్రత్తి, వక్కలకు ధర అధికము. ఫిబ్రవరి 8 నుంచి 25 వరకు ఉత్తరాభాద్రాచారము దుర్భిక్షము కలుగును. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 14 వరకు రేవతిచారము. జనులకు రోగములు సంభవించును. ధాన్యలక్ష్మి సమృద్ధిగా వుండును. మార్చి 14 నుంచి ఏప్రిల్ 1 వరకు అశ్వనిచారములో శీతబాధా, పొట్టుధాన్యములకు ధర అధికమగును. భరణిచారములో ద్విజాలకు పీడ కలుగును.

బుధచార ఫలితము

ఈ సంవత్సరము బుధుడు ఉత్తరాభాద్ర 1వ పాదము నుంచి వక్రించి, పూర్వాభాద్ర 3లో ఉదయించి వక్రత్యాగము పొందును. అచ్చటినుంచి పుష్యమి 4 వరకు సంచరించి వక్రము పొందును, అస్తమించును. పుష్యమి 1 వక్రించి ఉదయించి

వక్రత్యాగము పొందును. అచ్చటినుంచి అనూరాధా 2 వరకు సంచరించి వక్రించును, అస్తమించును. విశాఖ 1 వరకు వక్రించి ఉదయించును. జ్యేష్ఠ 3 వరకు సంచరించి అస్తమించును. ధనిష్ఠా 4 వరకు సంచరించి ఉదయించును. పూర్వాభాద్ర 2 వరకు సంచరించి వక్రించును, అస్తమించును. శతభిషా 1 వరకు వక్రించి ఉదయించి వక్రత్యాగము పొందును. శతభిషా 2 నుంచి పూర్వాభాద్ర 2 వరకు మొత్తం 26 నక్షత్రములలో 12 రాసులు పూర్తిచేయును.

మార్చి 25 ప్రాగుదయము శుభకరము. ఏప్రిల్ 15 ఉత్తరాభాద్రా చారము. సమస్త జీవులకు ధాతుక్షోభ కలుగచేయును. ఏప్రిల్ 26 రేవతిచారము. రాజక్షేమము. పశుపక్ష్యాదులకు ఆరోగ్యము, సంతోషము. కుంకుమపువ్వుకు ధర అధికము. మే 5 అశ్వనిచారము. రోగశాంతి కలుగును. గోధుమలకు, యవలకు పీడ, చెరకు, పాలు, రసవస్తువులు, నెయ్యి వగైరాలకు ధర సమముగా నుండును. మే 12 భరణి మే 19 కృత్తికాచారములలో ధాతుక్షోభ, ఏనుగులకు పీడా, చండాల నాశనము. తీవ్రరోగములు లోకములో వైరములవలన ధాన్యాదివస్తువులకు ధర అధికమగును. విప్రపీడా, మేఘము అల్పము, ఆహారపదార్థములు అల్పమగును. జ్వరబాధా, కలహములు. మే 25 రోహిణి, మే 31 మృగశిరాచారములలో వర్షాభావము. ప్రత్తి నువ్వులు, దారములకు ధర పెరుగును. వ్యాధిభయములు. జూన్ 5 పశ్చాదుదయము సుభిక్షము. వాయువుతోకూడి వర్షము బాగా కురియును. గోధుమలు, నువ్వులు, మినుములు ధర నిలకడగా వుండును. జనులకు సుఖం, శుభము. వర్షము బాగుండును. జూన్ 7 ఆరుద్రా, ప్రవేశము. అధిక వర్షమువలన గృహపాతములు సంభవం. జూన్ 14 పునర్వసు ప్రవేశం. పిల్లలకు జబ్బులు చేయును. ప్రత్తి, నూలు ధర మందగించును. జూన్ 24 పుష్యమి ప్రవేశము, రాజభయము, జయము. ఆగష్టు 4 ప్రాగుదయము, సుఖము. 20 ఆశ్రేషా ప్రవేశము అధిక వర్షము - పట్టుధాన్యములకు మంచిది. రాజ, తస్కర రోగపీడలు కలుగును. ఆగష్ట్ 28 మఘా ప్రవేశము. అల్పవృష్టి, ధాన్యహాని, ప్రజాభయము, రోగములు, వర్షాభావము దుర్భిక్షము, రాజకలహములు, భయమునిచ్చును. ఆగష్ట్ 26 ప్రాగస్తము. అనావృష్టి మృత్యుభయము, చోరభయము. సెప్టెంబర్ 4 పుబ్బనక్షత్రచారము, రాజయుద్ధము, క్షేత్రబాధ, ఆహారపదార్థముల కొరత, క్షుద్బాధ, శస్త్రబాధ, రోగబాధ, చోరబాధ, భయము. సెప్టెంబర్ 11 ఉత్తరఫల్గునీ ప్రవేశము. మినుములు, పెసలు తక్కువ పండును. సెప్టెంబర్ 18 నుంచి హస్తచారము 6 నక్షత్రముల వరకు డిసెంబర్ 18 వరకు. ప్రజలకు సుభిక్షము, ఆరోగ్యము, పశువులకు హాని, ధాన్యము బాగుండును. సెప్టెంబర్ 24 పశ్చాదుదయము, శుభమునిచ్చును. 26 చిత్రాప్రవేశము గణికులకు, శిల్పులకు, ద్విజులకు పీడ కలుగును. అల్పవృష్టి. అక్టోబర్ 5 స్వాతీప్రవేశము. మందవృష్టి. 15 విశాఖ ప్రవేశ ము సుభిక్షము, వ్యాధిభయము, కొన్ని ప్రాంతాలలో దుర్భిక్షం. 27 అనూరాధాప్రవేశము. సుభిక్షము పక్షిపీడా, ప్రజాసుఖము. నవంబర్ 21 ప్రాగుదయము, భూకంపము, యుద్ధము, అగ్నిభయము, శత్రుభయములు, దుర్భిక్షము. డిసెంబర్ 18 జ్యేష్ఠాప్రవేశము. చెరకు, ధాన్యము, నెయ్యికి ధర పెరుగును. అశ్వములకు రోగము సంభవించును. డిసెంబర్ 27 మూలా సంచారము. వ్యాపారులకు, వైద్యులకు, జంతువులకు, పశువులకు, పక్షులకు, బాలులకు రోగాదిబాధలు. జనవరి 4 పూర్వాషాఢాచారము. ఆకలిబాధలు, శస్త్రభయములు, వ్యాధిభయము, చోరభయములు. జనవరి 13 ఉత్తరాషాఢాచారము. అనావృష్టి. వ్యాధిభయములు. 8 సం॥ల పిల్లలకు హాని, సస్యము బాగుండును. శ్రవణచారము పై ఫలితములు బెల్లము, అవిసిపువ్వు, శనగలకు మంచువలనను హాని. ఫిబ్రవరి 3 పశ్చాదుదయము, అతిగా వాయువు వీచును. రాజ, తస్కర, రోగపీడలు. 28 ధనిష్ఠాచారము గోవులకు పీడా.'

ఫిబ్రవరి 5 శతభిషాచారము. వ్యాపారులు, వైద్యులు, జంతువులు, శూద్రులకు రోగబాధలు. 22 పూర్వాభాద్రాచారము. ఆకలిబాధలు, శస్త్ర, రోగ, చోరభయములు.

మార్చి 8 ప్రాగుదయము. వాయువు అతిగా వీచును. శుభమునిచ్చును.

గురుచార ఫలితము

ఈ సంవత్సరము గురువు ఉత్తరాభాద్ర 4వ పాదమునుంచి అశ్వని 4 వరకు సంచరించి వక్రించును. అశ్వని 1లో వక్రత్యాగము పొంది భరణి 1 వరకు సంచరించును. 4 నక్షత్రముల సంచారముచే సస్యమును ధ్వంసము చేయును. ది 26-5-1999 వరకు మీనరాశిలో వున్నందున ఫలితము.

నానావిధోద్యానతటాకసస్యా । మహోత్సవానేక మఖక్రియాద్యై:
మీనస్థితేదేవగురౌ ధరిత్రీ । రమ్యాక్షితీశా: సుఖినోపరేపి॥

భూమి అనేక విధములైన ఉద్యానములు, తటాకములు, సస్యములు ఉత్సవములు అనేక యజ్ఞయాగాదులచే రమ్యముగా నుండును. రాజులు, ప్రజలు సుఖముగా నుందురు.

26-5-1999 మొదలు, సంవత్సరాంతము, మేషరాశి ఫలితము

మేషస్థితే దేవగురౌచ మేష । వినాశనం సస్య మహార్ఘవృద్ధి:
భూపాలకానాం కలహస్తథాపి । భవన్తి చాన్యే సుఖినోనరాశ్చ ॥

మేషములకు హాని కలుగును. సస్యముకు ధర అధికమగును. రాజకలహములు. అయిననూ జనులకు సుఖము కలుగును. "మేషేగురౌ సుభిక్షంచ సు వృష్టిశ్చ సుఖీనర:" సువృష్టి సుభిక్షము, సుఖము కలుగును.

మీనరాశిలో అస్తోదయములు 22-3-1999 అస్తమయం 17-4-1999 ఉదయము కలుగుటచే సుభిక్షము, కుశలము, ధాన్యం ధర నిలకడగా యుండును. వర్షము బాగా కురియును. రాజులకు యుద్ధము, జనులకు మరణాన్తమైన పీడ సంభవించును.

రేవతీ, అశ్వనీ, భరణి నక్షత్రచారమువలన సుభిక్షము, ధాన్యసంపదనిచ్చును. మేషరాశిలో గురుని స్థితినిబట్టి చైత్రవత్సరమని పేరు. మేషునికి, ప్రబుద్ధుడని, వర్షము సర్వతోముఖీ అనుపేరు. ఫలితము సుభిక్షము, రాజకలహములు, వస్త్రములు, ప్రత్తి ధర నిలకడగా వుండును. వెండి, బంగారం, రాగి, పగడములు ధర కూడా నిలకడగా వుండును. అశ్వములకు పీడ కలుగును. ద్విజాలకు రోగములు, కష్టములు సంభవించును. మే 26 నుంచి ఆగష్ట్ 26 వరకు ఈ ఫలితములు, భాద్రపదము నుంచి గోధుమలు, సన్నధాన్యములు, మినుములు, నెయ్యి ధరలు నిలకడగా వుండును. దక్షిణోత్తర దేశములలో ఖండవృష్టి కలుగును. దక్షిణోత్తర దేశములలో ఒకచోట ఛత్రభంగం కలుగును. ఆశ్వియుజ మాసమునుంచి ఫాల్గుణము వరకు 6 నెలలు దుర్భిక్షము. కార్తీక మార్గశిరములు కొంత మెరుగుగా నుండును సుభిక్షము. ప్రత్తి, ఆహారపదార్థములకు అధిక ధర. రాజ్యమునకు పీడ కలుగును. దేశభంగము, ప్రజలకు రోగబాధ, దుర్భిక్షము, పుష్యమాసములో రసవస్తువులకు ధర అధికము. వ్యాపారస్తులకు లాభవిషయమై సంశయమేర్పడును. గుర్జరదేశములో యుద్ధము సంభవించును.

శుక్రచార ఫలితము

ఈ సంవత్సరము శుక్రుడు అశ్వని నక్షత్ర 3వ పాదమునుంచి మఘ 4వ వరకు సంచరించి వక్రించును. పశ్చాదస్తమయము పొంది, ప్రాగుదయమై వక్రము ఆశ్లేషా 3లో త్యజించును. అచ్చటినుంచి ఉత్తరాభాద్రా 1 వరకు 12 రాసులలో సంచరించును.

మార్చి 18 మొదలు జులై 2 వరకు అశ్వీన్యాది 9 నక్షత్ర చారమువలన ప్రజలకు క్షేమమును, శుభమును ఇచ్చును. భూపతులు పరస్పరము సమరోత్సుకులగుదురు. మార్చి 18 నుంచి 24 వరకు అశ్వనిచారము. [illegible] నువ్వులు, మినుములు స్వల్పమగును. మార్చి

24 నుంచి ఏప్రిల్ 4 వరకు భరణిచారము. పొట్టుధాన్యములకు ధర అధికము. నువ్వులకు హాని, భరణ్యాది 8 నక్షత్రములు మేఘద్వారము వర్షము, ప్రజానందము, ధాన్యం ధర నిలకడగా నుండును. ఏప్రిల్ 4 నుంచి 15 వరకు ఆవాలు, మినుములు తక్కువ పండును. అన్ని ధాన్యములు బాగుండును. ఏప్రిల్ 15 నుంచి 27 వరకు రోహిణిచారము. ఆరోగ్యముగా నుండును. ఏప్రిల్ 27 నుంచి మే 9 వరకు మృగశిరాచారము. ధాన్యమునకు ధర అధికము. మే 9 నుంచి 21 వరకు ఆరుద్రాచారము. అల్పవృష్టి . మే 21 నుంచి జూన్ 3 వరకు పునర్వసుచారము. సుఖము వుండదు. జూన్ 3 నుంచి 16 వరకు పుష్యమిచారము. దుర్భిక్షము, చోరభయము. జూన్ 16 నుంచి జులై 2 వరకు ఆశ్రేషాచారము. వర్షము కురియదు. జులై 2 నుంచి నవంబర్ 30 వరకు ధూళిద్వారము, సుభిక్షము. అయిననూ జులై 2 నుంచి అక్టోబర్ 16 వరకు మఘాసంచారము. కష్టము. 16 నుంచి నవంబర్ 3 వరకు పూర్వ ఫల్గునీచారము. కష్టతరము. నవంబర్ 3 నుంచి 12 వరకు ఉత్తర ఫల్గునీచారము. కష్టతరము .నవంబర్ 12 నుంచి 30 వరకు చిత్రాచారము. మేఘములు బాగుగా నుండును. ఆగష్ట్ 16 పశ్చాదస్తమయమువలన చోరభయము, "గజాశ్వరాజ పుత్రాణాంశోణితం పిబతేమహి" రక్తపాతములు జరుగును. ఆగష్ట్ 26 ప్రాగుదయము దుర్భిక్షము, వర్షమునకు, ధాన్యమునకు హాని. చోరభయము, రాజవర్గమునకు పీడ. గుజరాత్‌లో భయము, ద్రవ్యహాని. సింధు దేశములో కలహములు - దుర్భిక్షము, ద్రవ్యహాని. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 6 వరకు స్వాతీచారము. (నవంబర్ 30 నుంచి ఫిబ్రవరి 10 వరకు) రాజద్వారము (దుర్భిక్షము) క్షేమ, సుభిక్షములనిచ్చును. డిసెంబర్ 6 నుంచి 17 వరకు విశాఖాచారము. పొట్టుధాన్యములకు ధర అధికమగును. డిసెంబర్ 17 నుంచి 28 వరకు అనూరాధాచారము. అల్పవృష్టి. చతుష్పాత్తులకు పీడ. డిసెంబర్ 28 నుంచి జనవరి 8 వరకు జ్యేష్ఠాచారము దుర్భిక్షము, లోకభయము. జనవరి 8 నుంచి ఏప్రిల్ 4 వరకు జ్యేష్ఠాది 9 నక్షత్రచారము. సుభిక్షము, ఆరోగ్యము, వృష్టినిచ్చును. ఫిబ్రవరి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు శ్రవణా ది 7 నక్షత్రచారము. కనకద్వారము. సుభిక్షము. అయినను, ఛత్రపతిహాని.

శనిచార ఫలితము

ఈ సంవత్సరము శని అశ్వనీ 3వ పాదమునుంచి 4వ పాదము వరకు సంచరించి పశ్చాదస్తమయము పొంది, భరణి 1లో, ప్రాగుదయము చెంది, భరణి 4లో వక్రారంభము పొంది, భరణి 1లో వక్రత్యాగము పొంది, భరణి 3 వరకు సంచరించును. రెండు నక్షత్రసంచారముచే మధ్యమ ఫలితమునిచ్చును.

ఏప్రిల్ 30 వరకు అశ్వనీ నక్షత్రచారము

